SIMULTANFOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్ర పత్రిక చందా వివరాలు
సంవత్సరం చందా 54—00
అర్ధ సంవత్సరం 27—00
3 మాసములు 18—50
నెల చందా 4—50
మే నేజరు.
ఆంధ్ర పత్రిక.

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56. సంచిక 146

విజయవాడ, మంగళవారం 26 - 8 - 1969 THE ANDHRA PATRIKA ఉదయం ** 6 పుటలు : 12 పైసలు

ఆసవారిష్టములు
నాణ్యతకుపేరొంది లక్షలాదిప్రజలప్రశంసలందిన
వకాయాది
ఆయుర్వేద మందులు
* అన్నిషాపులలో దొరకును *
ప్రజలు సీతారామజనరల్ స్టోర్సు, విజయవాడ

సమైక్యత, క్రమశిక్షణ కాపాడాలని కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

ఢిల్లీలో గట్టి పోలీసు బందోబస్తు

ప్రధానమంత్రిపైన, ఆమె ముఖ్య సహచరులపైన తీసుకోవలసిన క్రమశిక్షణ చర్య పట్ల నిరసన తెల్పేందుకు ఎ.ఐ.సి.సి కార్యాలయం ఎదుట నేడు వామపక్షాలు భారీ ఎత్తున ప్రదర్శనలు జరుపనున్నవనీ కాంగ్రెసు కార్యవర్గం సమావేశం కాకుండా చేసేందుకు ఆ భవనాన్ని స్వాధీనం చేసుకొనడానికి అవి ప్రయత్నించవచ్చునని నిన్న రాత్రి అందిన వార్తల దృష్ట్యా పోలీసులు ఆ భవన ప్రాంతంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

ఎ. ఐ. సి. సి. ఆఫీసువద్ద ధార్నా

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి, ఆమె మంత్రివర్గంలోని మరి కొందరు ఇతరులకు కాంగ్రెసు అధ్యక్షుడు జారీ చేసిన సంజాయిషీ తాఖీదులను ఉపసంహరించుకోవాలని పట్టుపట్టి చేసేందుకు ఢిల్లీ ప్రదేశ్ యువజన కాంగ్రెసు సభ్యులు పలువురు నేడు అఖిలభారత కాంగ్రెసు సంఘ కార్యాలయం ఆవరణలో ధార్నా ప్రారంభించారు.

ఎ.ఐ.సి.సి. కార్యాలయం వెలుపల 144వ సెక్షన్ క్రింద నిషేధపు ఉత్తర్వులు అమలులో ఉన్నందువల్ల వీరు ఆ కార్యాలయం ఆవరణలోనే ధార్నా జరిపారు.

బెంగుళూరు, ఆగస్టు 24 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి కన్నడంలో సంతకం చేసిన సర్క్యులర్ ఒకటి ముఖ్యమంత్రి కార్యాలయంలో అందింది.

సామరస్యంతో కృషి చేయమని అధ్యక్షునికి, ప్రధానికి విజ్ఞప్తి

చవాన్ రాజీ తీర్మానం ఆమోదంతో పార్టీలో సంక్షోభం పరిష్కారం

న్యూఢిల్లీ, ఆగస్టు 25

పార్టీలో ఐకమత్యాన్ని, క్రమశిక్షణను కాపాడాలని కాంగ్రెస్ వాదులను కోరుతూ కాంగ్రెసు కార్యవర్గం నేడు రెండు తీర్మానాలను ఆమోదించటం ద్వారా, పార్టీలో ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించింది.

సామరస్యంగా వ్యవహరిస్తూ, పార్టీని సుదృఢం చేయాలని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, పార్టీ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు కార్యవర్గం విజ్ఞప్తిచేసింది.

కార్యవర్గం యీ తీర్మానాలను ఆమోదించినట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్‌అలీ పత్రికల వారితో చెబుతూ "ఎవరూ రాజీనామా చేయలేదు, ఎవరూ బయటికి వెళ్లలేదు" అని తెలిపారు.

మం' ప్రశ్నలకు శ్రీ సాదిక్‌అలీ జవాబిస్తూ, శ్రీ నిజలింగప్ప జారీ చేసిన సంజాయిషీ ఉత్తర్వులకు సంబంధించిన అధ్యాయం ముగిసిపోయినట్లే అన్నారు.

కార్యవర్గం నేటి సాయంత్రం ఆరున్నర గంటలకు సమావేశమై రెండున్నర గంటల పాటు చర్చించింది.

ఇటీవల పార్టీలో సంభవించిన పరిణామాల పట్ల విచారం వ్యక్తపరుస్తూ ఒక తీర్మానం ఆమోదించబడింది.

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీని పత్రికలవారు కలుసుకుని ఎవరిపైనైనా చర్య తీసుకునే విషయమై చర్చ జరిగిందా అని ప్రశ్నించగా ఆయన సమాధానమిస్తూ, 'ఎవరిపైనా చర్య తీసుకోవలేదు. సంక్షోభం పరిష్కారమైనట్లే. కార్యవర్గం సంతృప్తి చెందింది' అని చెప్పారు.

ప్రశ్న : 'ఎవరైనా రాజీనామా చేశారా ?'

సాదిక్‌అలీ : 'ఎవరూ రాజీనామా చేయలేదు.'

ప్రశ్న: 'సంజాయిషీకోరుతూ శ్రీ నిజలింగప్ప వ్రాసిన లేఖలను ఉప సంహరించుకున్నారా ?

శ్రీ అలీ : 'ఆ ఘట్టం ముగిసింది.'

ప్రశ్న : 'వోటింగు జరిగిందా ?'

సాదిక్‌అలీ : 'వోటింగు జరిగే అవసరం లేదు. పార్టీలో సంక్షోభం, సమైక్యత ఉండాలని కోరుతున్న తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

కార్యవర్గ సమావేశం నుంచి మొదటగా శ్రీ మొరార్జీదేశాయ్, గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ బయటకు వచ్చారు. వీరి తర్వాత శ్రీమతి ఇందిరాగాంధి, ఆ తర్వాత శ్రీ నిజలింగప్ప బయటకు వచ్చారు. వీరిలో ఏ ఒక్కరు ఎట్టి వ్యాఖ్య చేయలేదు.

నేడు కార్యవర్గం సమావేశం ప్రారంభమైన రెండు గంటల తర్వాత కూడా ఆ రహస్య సమావేశం కొనసాగుతూనే ఉంది. ఐదు దశాబ్దాల పాటు కాంగ్రెసు సమావేశాలు జరుగుతున్న గన్ టౌను దగ్గరకు వెళ్లగా అక్కడ వున్న పత్రికా విలేకరులంతా సమావేశం అలుపెరుగుతుందని, నాయకులు బయటకు రావన్నారనుకొని ప్రముఖ పాత్రికేయులు తలవులు దగ్గరకు వెళ్లారు. అయితే వారికి నిరాశాభంగం అయింది. సమావేశం సమాప్తం కాలేదు.

కార్యవర్గ సభ్యులు సమావేశమవ్వటానికి వస్తుండగా ఎ. ఐ. సి. సి. కార్యాలయం దగ్గర, ఆ కార్యాలయానికి దారి తీసే రోడ్ల పైన గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

గం. 6.30 దాటాక రెండు నిమిషాలకు ప్రధాని శ్రీమతి గాంధి వచ్చారు. ఎ. ఐ. సి. సి. ఏబ్బంది సభ్యులు కొందరు "శ్రీమతి గాంధి జిందాబాద్" అని నినాదాలు చేశారు.

ఎ. ఐ. సి. సి. కార్యాలయానికి ముందు శ్రీ అయ్యర్ఘోష్, శ్రీ ఎస్. కె. పాటిల్ వచ్చారు. వారి తర్వాత రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా వచ్చారు.

ఇతర సభ్యులు శ్రీయుతులు దామోదరం సింగ్, కామరాజ్, పి. వెంకటసుబ్బయ్య, పార్టీ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, మొరార్జీదేశాయ్, కె. సి. అబ్రహాం, కె. బ్రహ్మానందరెడ్డి, ఉమాశంకర్ దీక్షిత్, ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్, జగ్జీవన్‌రామ్‌లు శ్రీమతి గాంధి వచ్చే సమయానికి ముందే చేరుకున్నారు.

దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్, శ్రీ వి. పి. నాయక్ శ్రీ పి. సుబ్రహ్మణ్యం కలసి వచ్చారు.

కాంగ్రెస్ కార్యవర్గంలోని మొత్తం 21 మంది సభ్యుల పేర్లు ఇవి శ్రీ ఎస్. నిజలింగప్ప, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీయుతులు మొరార్జీదేశాయ్, వై. బి. చవాన్, ఎస్. కె. పాటిల్, అయ్యర్ఘోష్, జగ్జీవన్‌రామ్, ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్, కామరాజ్, రామ్‌సుభగ్ సింగ్, ఎం. ఎల్. సుఖాడియా, సి. బి. గుప్తా, హితేంద్రదేశాయ్, వి. పి. నాయక్, బ్రహ్మానందరెడ్డి, పి. సుబ్రహ్మణ్యం, ఉమాశంకర్ దీక్షిత్, వెంకటసుబ్బయ్య, సాదిక్‌అలీ, ఎస్.

(మిగతా 3 వ పేజీలో)

శ్రీ వి. వి. గిరి రాష్ట్రపతిగా ఎన్నికయిన తరువాత ఆగస్టు 23న ఢిల్లీలోని శ్రీ వెంకటేశ్వరాలయాన్ని సందర్శించినప్పుడు అక్కడి పూజారులు పూర్ణకుంభంతో గిరి దంపతులకు స్వాగతం మిచ్చినప్పటి ఫోటో.

ముగ్దుం కాలధర్మం

న్యూఢిల్లీ, ఆగస్టు 25 : ప్రముఖ కమ్యూనిస్టు ట్రేడ్ యూనియన్ నాయకుడు, ఉర్దూ కవి శ్రీ ముగ్దుం మొహియుద్దీన్ గుండెపోటు వల్ల నేడిక్కడ మరణించారు.

శ్రీ మొహియుద్దీన్ ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో కమ్యూనిస్టు పక్షం నాయకులు. అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు.

ఢిల్లీలో జరుగుతున్న ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, భారత కమ్యూనిస్టు పార్టీ సమావేశాలలో పాల్గొనడానికి డాక్టర్ రాజ గౌర్‌తో

బిర్లా సంస్థలపై రాజ్యసభలో రగడ

ప్రభుత్వం త్వరలో నిర్ణయంచేసి, సభకు తెలియజేయాలని శ్రీమతి అల్వా ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 25:

బిర్లా సంస్థల అక్రమాలపై దత్ సంఘం దర్యాప్తు ఫలితాల విషయంలో త్వరగా ఒక నిర్ణయానికి వచ్చి, ఆ నిర్ణయాన్ని "సభకు తెలియజేయవల"సిందని, రాజ్యసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి వయోలెట్ అల్వా నేడు రాజ్యసభలో ప్రభుత్వాన్ని ఆదేశించారు.

శ్రీ చంద్రశేఖర్ (కాం.) ధర్మ సందేహంపై రూలింగ్ ఇస్తూ, "ప్రభుత్వం ఎప్పుడో ఒకప్పుడు నిర్ణయం తీసుకోవలసిందేనని, ఆ ఈ నిర్ణయం ఎంత త్వరగా చేస్తే అంత మంచిదని" ఆమె అన్నారు.

ప్రశ్నోత్తరాల కాలం అయిన వెంటనే శ్రీ చంద్రశేఖర్ తమ ధర్మసందేహం తెలుపుతూ, "ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా నిర్ణయాన్ని వాయిదా వేస్తూ, రెక్కలు పసిపూసి మారేడుకాయ చేయడానికి బిర్లా

(మిగతా 4 వ పేజీలో)

తుఫానువల్ల ఆంధ్రలో జరిగిన అస్తి ప్రాణ నష్టం

రాజ్యసభలో కె. ఎల్. రావు వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 25 : ఈ వీడాది ఆగస్టు 20 నాటి వరకు దేశంలో వివిధ ప్రాంతాలలో సంభవించిన వరదలవల్ల 822 మంది మరణించారని నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు నేడు రాజ్యసభలో చెప్పారు.

మేనెలలో ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన తుఫానులో దుర్మరణం పాలయినవారి సంఖ్య కూడా ఇందులో చేరి ఉన్నది.

సభవారికి అందజేసిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో తుఫానువల్ల మరణించినవారి సంఖ్య 743. పశువులు 2,18,341. ప్రజోపయోగకర సర్వీసులకు జరిగిన నష్టం రు. 99.20 కోట్లు.

బీహార్, మైసూరు, రాజస్థాన్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లలో జరిగిన నష్టం గురించి సమాచారం అందలేదు. ఇతర రాష్ట్రాలలో 115 కోట్ల రూపాయల అస్తి నష్టం సంభవించింది. ఆంధ్రలోను, జమ్ము కాశ్మీర్ లోను 99.7 కోట్ల రూపాయల నష్టం జరిగింది.

ఆంధ్రలో తుఫానువల్ల 227000 హెక్టార్లలో 33.98 కోట్ల రూపాయల పంట నష్టమైంది. ఇతర రాష్ట్రాలలో 550000 హెక్టార్లలో ఆరు కోట్ల రూపాయల పంట పోయింది. ఆంధ్రలో 34 కోట్ల రూపాయల విలువ గల గృహాలు, ప్రభుత్వ ఆస్తులు నష్టమైనాయి. ఇతర ప్రాంతాలలో నష్టం విలువ 51 కోట్ల రూపాయలు.

గంగానది వరద నిరోధం విషయమై జనసంఘ్, బీహార్ ఎం.పి. లలోను, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులలోను తాను చర్చించదలచుకున్నానని శ్రీ కె.ఎల్. రావు ఆ తర్వాత లోక్‌సభలో చెప్పారు.

69-70 అనుబంధ పద్దులకు లోక్‌సభ ఆమోదం

చర్చలో అవకాశం ఇవ్వనందుకు మితవాద కమ్యూనిస్టు సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, ఆగస్టు 25: 1969—70 సంవత్సర అనుబంధ పద్దులపై ఒక గంట సేపు జరిగిన చర్చలో తమ పార్టీ సభ్యులకు ఎవ్వరికీ అవకాశం ఇవ్వనందుకు నిరసనగా లోక్‌సభనుంచి మితవాద కమ్యూనిస్టు సభ్యులు నేడు వాకౌట్ చేశారు. డి. ఎం. కె. సభ్యులు కూడా లుగేసి ఆ పనిచేసి, సభలోనే ఉన్నారు కాని వోటింగులో పాల్గొనలేదు.

మితవాద కమ్యూనిస్టు సభ్యులు వాకౌట్ చేయడానికి ముందు ఏదీ నిరసనా ముందు, సభలో ఎలు ఏమి చెప్పినదీ వినిపించ లేదు. చర్చలో పాల్గొనే హక్కు తమ పార్టీవారికి ఉన్నదని వాదిస్తూ మితవాద పార్టీ సభ్యులు శ్రీ రామావతార్‌శాస్త్రి, శ్రీ ఇషాక్‌పాంజ్లి, శ్రీ కె. పద్మనాభన్ ఒక్కసారిగా తేనె తుట్టెలా లేచి నిలబడ్డారు. ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ జగన్నాథ పహాడియా వారికి జవాబు ఇచ్చారు. కాని లయల మధ్య ఏమీ ప్రెస్ గాలరీలో వినిపించలేదు.

రు. 13.12 కోట్లకు గల యీ పద్దులను సభవారు ఆమోదించారు.

పద్దులపై చర్చను స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ఎ. ఎల్. మీనా ప్రారంభిస్తూ రాజస్థాన్ వ్యవసాయ కేంద్రం ఏర్పాటు చేసి, శీఘ్రంగా దానిని పూర్తి చేయాలని కోరారు.

శ్రీ ఎస్. ఎస్. మహేదా (కాం) మాట్లాడుతూ, పేరా పరిశ్రమలు అభివృద్ధి చేయడానికి ప్రత్యేక సదుపాయాలు తీసికోవాలని కోరారు. ఇందుకుగాను ఈ పరిశ్రమలకు గాను విదేశ దేశాల సంస్థలు పెట్టిన పెట్టుబడులు సుమారు 200 కోట్ల విదేశ మారకద్రవ్యం పొదుపు చేశాయన్నారు.

శ్రీ కె. ఎల్. గుప్తా (జ. సం) మాట్లాడుతూ ప్రధానమంత్రి నిష్పక్షపాతం ఆకాంక్షిస్తూ, పెద్ద వాళ్ల పక్షపాతం ఉందేమో గమనించి ప్రవర్తిస్తుందని ఆశిస్తానన్నారు.

వెన్నారెడ్డి, కొండా లక్ష్మణ్‌సహా 34 మంది డిటెన్యూల విడుదల

హైకోర్టు ఉత్తర్వు : అరెస్టుల కారణాలు అస్పష్టంగా వున్నాయని తీర్పు సుప్రీంకోర్టుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయం

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 25 :

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సహా 34 మంది తెలంగాణా డిటెన్యూలను విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు ఉత్తరువు చేసింది.

నేర నిరోధక చట్టం క్రింద నిర్బంధించబడిన తెలంగాణా నాయకుల తరపున దాఖలైన 'హేబియస్ కార్పస్' దరఖాస్తులపై హైకోర్టు నేడు తీర్పు ఇచ్చింది.

పై 34 మందిని గత జూన్, జులైలో అరెస్టు చేశారు.

హైకోర్టు మరికొన్ని 'హేబియస్ కార్పస్' దరఖాస్తులను పరిష్కరిస్తూ నిర్బంధంలో ఉన్న మరి పలుగురి వ్యక్తులను కూడా విడుదల చేయాలని ఆదేశించింది.

ఈ అన్ని కేసులలో నిర్బంధానికి కారణాలు అనిశ్చితంగాను, అస్పష్టంగాను ఉన్నాయని కోర్టువారు పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా సుప్రీంకోర్టులో నేడు బాజుకు కావడం కోసం శ్రీ చెన్నారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ ప్రభృతులు ఇప్పుడు ఢిల్లీలో ఉన్నారు.

హేబియస్ కార్పస్ దరఖాస్తుల వివారణ సమయంలో డిటెన్యూలను బాజరు పరచాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దావా వేసింది. ఈ దావాలో శ్రీ చెన్నారెడ్డి ప్రభృతులు తమకు బాజీ వారంట్ జారీ చేయడం

(మిగతా 2 వ పేజీలో)

ఢిల్లీ సెంట్రల్ జైలులో చెన్నారెడ్డి

న్యూఢిల్లీ, ఆగస్టు 25 : తెలంగాణా నాయకుడు డాక్టర్ చెన్నారెడ్డి మరి 17 మంది ఢిల్లీ సెంట్రల్ జైలులో చట్ట విరుద్ధంగా నిర్బంధంలో ఉన్నారని లోక్‌సభలో ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ నారాయణరెడ్డి ఆరోపించారు.

వారిని విడుదల చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాలని సభ వారిని కోరారు.

—:o:—

తెలంగాణా ఉద్యమం : ఢిల్లీలో స్త్రీల కృషి

న్యూఢిల్లీ, ఆగస్టు 25 : తెలంగాణా ఉద్యమానికి అనుకూలంగా అభిప్రాయాల సమీకరణకు యిక్కడకు వచ్చిన 26 మంది తెలంగాణా మహిళల బృందం నిన్న పెక్కుమంది రాజకీయ నాయకులను కలుసుకున్నది.

ఈ ప్రతినిధివర్గానికి శ్రీ నరోత్తమరెడ్డి, శ్రీ చెన్నారెడ్డిల సతీమణులు నాయకత్వం వహించారు. వారు శ్రీమతి సుచేతా కృపలానీ, శ్రీ ఎస్. ఎం. జోషీ, శ్రీ మధులిమాయే, శ్రీ వి. కె. కృష్ణమీనన్‌లను కలుసుకున్నారు.

"తెలంగాణా సత్యాగ్రహంపై పోలీసుల అత్యాచారా"లను వారు ఆ నాయకులకు ఎరుక పరిచారు.

ప్రధానికి 350 మంది ఎం. పి. ల సమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 25: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని బలపరుస్తున్న అనేకమంది పార్లమెంటు సభ్యులు నేటి సాయంత్రం ఇక్కడి జంతర్‌మంతర్ రోడ్డులోని 4 వ నెంబరు గృహంలో సమావేశమైనారు. వీరు ఇంటికి కొన్ని గజాల దూరంలోనే గల 'కాంగ్రెస్ హౌస్'లో కార్యవర్గం సమావేశం జరుపుతున్నది.

రాష్ట్ర రెండు
రాజకీయ పార్టీలు
రేపటి
విజయవాడ
గుంటూరు
నెల్లూరు
ఏలూరు
తెనాలి
మచిలీపట్నం
అమలాపురం
విశాఖపట్నం
విజయనగరం
భీమవరం
పాలకొల్లు
మండపేట
చీరాల
తిరుపతి
కర్నూలు
కడప
హైదరాబాద్
హైదరాబాద్
వరంగల్
రాజమండ్రి
రాజమండ్రి

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
12-9-69 సంచిక
వినాయకచవితి
హాస్య సంచిక
కొన్ని ఆకర్షణలు
మన హాస్య నటీనటులు
కార్టూన్‌లు
కార్టూన్ గేయాలు
స్వగతాలు
భూమే గుండ్రం
కార్టూనిస్టూ కాలేజి గర్లూ
ఇంకా ఎన్నో ఆకర్షణలతో వెలువడుతుంది !
ఎక్కువ పేజీలు * వెల మామూలే



రు. 500 నుండి రు 12000 వరకు
ఋణము పొందండి
స్వంతంగానైనా వివాహము, వ్యాపారము అభివృద్ధి, కార్లు, స్కూటర్లు వగైరాలకు 60 నెలలదాలలోనులభంగాచెల్లించవచ్చును. ఇంగ్లీషు లేదా హిందీలో ఉచిత ఫారమ్ కొరకు వ్రాయండి.
KUBER FINANCE (P) LTD., SECTLA (K.26) AMRITSAR.

కాలుదాల్ చెల్లింపుపై బ్రాన్ పెనరు
ప్రపంచ ప్రఖ్యాత 'మేడ్-70' టెక్నాండ్ ఆఫ్ సర్ల్ పోర్టబుల్ బ్రాన్ పెనర్ గ్యారంటీతో వెలు రు.10 వంతున చెల్లించువిధంగా పై పంపబడును.
TELE CENTRE (10) P.B. 1484, Delhi-6.

మిమసరీ అమ్మకము
మోడి మిషనులు మొదట ఏమీ చెల్లించకుండా, (ఫ్యాక్టరీ ధరలకే) ఏడు ఏండ్ల కాలవెలవారి/ మూడు నెలలు/ ఆరు నెలలు/ ఏడాది వాయిదాల పద్ధతిన చెల్లించేట్లుగా స్థిరాస్తి హెప్పోథికేటులు లేకుండా బ్యాంకు రేట్లు వడ్డీ స్వంత పూచీలు లేకుండా వడ్డీలేకనే సంపాదిస్తూ చెల్లించే పద్ధతినూ సరియు 25%, 35%, 50% మొదలు చెల్లించే క్వార్టర్ విధానంలోను, ఇంకా అనేక వాయిదాల చెల్లింపు పథకముల ప్రకారమున్నూ లేతులు, వెల్డింగ్ (బ్రాన్స్‌పార్టర్లు, డ్రిల్లింగ్, గ్రైండరు, పేంటింగు, కటింగ్, బాండ్‌సా వగైరాలన్నియు పొందవచ్చును. ఖ క్రేష్టమైనవి I అతి పరమైనవి II దక్షిణ ఇండియాలోనేకొందియంత్రాలు ఏండ్ల తరబడిగా పనిచేస్తున్నాయి!!! 5ఏండ్ల గ్యారంటీయంత్రాలు పని చేసే విధానం ఉచితంగా పరిశీలించుకొనుటకు వెంటనే వ్రాయండి.
MODI AGENCY, 28/A/2 Post office ... adras—1.

కావలెను
పలకు రు. 650 జీతము తో పక్కన కమిషన్ పద్ధతి కింద బస్ అర్బు టిరేలు, టెరిలిన్ సూటింగులు, రెడిమేడ్ ఉడుపుల, నైలాన్ సాక్సు, షైన్ వగైరాలకు సర్దరు పెందుటకు సేల్సుమెన్ కావలెను. దాంకు బుకు వెంటనే వ్రాయగోరడమైనది.
ARVIND AGENCIES (5 Post Box 1408. Delhi—6

విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్

టెండరు నోటీసు

"H" టైపు నివాసగృహముల నిర్మాణము నిమిత్తమై ఎస్.ఇ. రైల్వేకు విడుదల చేయబడిన భూమిలోనూ కే. కాలనీలోని ఎర్రమట్టి ప్రాంతములను బాగుపరుచు" పనిగాను అనుభవము గల కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో సీల్ చేసిన టెండర్లు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి 17—9—69 తేదీ మ. 3—00 గంటల వరకు అందుకొనబడి అదే రోజు మ.3—00 గంటలకు టెండర్ కమిటీ వారిచే, హాజరైన టెండరర్ సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు ఆఫీసు పనివేళలు ఏ దినమునందైనను టెండరు పెట్టు ఆఖరి తేదీ రు. 10 (పది రూపాయలు మాత్రం) వంతున ఫైనాన్షియల్ అడ్వైజర్ & చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి (పోస్టల్ మరియు స్టేషనరీ ఖర్చులతో) చెల్లించి పొందిన రశీదుతో దరఖాస్తుతోపాటు జతపరచి పంపి, చీఫ్ ఇంజనీరు, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారి నుండి పొందవచ్చును.

టెండరుదారు గడచిన మూడు ఏండ్లలోగా ఇటువంటి పనులు రు. 85,000 విలువకు తక్కువ లేకుండా చేసినట్లు తగిన బుజువును దరఖాస్తుతోపాటు జతపర్చి పంపవలయును. అట్లు జతపర్చి పంపని యెడల టెండరు ఫారములు జారీ చేయబడవు.

ఎస్టిమేటు మొత్తము : రు. 85,466.

ఎస్. సుబ్బారావు,
చీఫ్ ఇంజనీరు.

వెంకటేశ్వర యూనివర్సిటీ

నోటిఫికేషన్

వెంకటేశ్వర యూనివర్సిటీ యొక్క మెట్రిక్, ప్రీ-యూనివర్సిటీ, బి.ఎ., బి.ఎస్.సి., మూడు యేండ్ల డిగ్రీ కోర్సులు, ఆనర్స్, ఓరియంటల్ టైటిల్స్ మరియు మ్యూజిక్ టైటిల్స్ 1969 అక్టోబరు పరీక్షలు తేదీ 29-9-1969 నుండి ప్రారంభింపబడును. పై పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరములు గల షెడ్యూల్ ఆంధ్రప్రదేశ్ గెజెట్‌నందు 1969 ఆగస్టు నెలలో మొదటి వారములో ప్రకటించబడును.

ఇంజనీరింగ్, మెడికల్ మరియు టీచింగు కోర్సులు ప్రారంభించు తేదీలు తరువాత ప్రకటింపబడును.

అభ్యర్థులకు, వారి హాల్ టిక్కెట్లు, రూం టేబిల్స్, అన్ని పరీక్షలకు సంబంధించిన సలహాల కాపీలు అయా పరీక్షా కేంద్రాల ప్రధాన సూపరింటెండెంట్లకు పంపబడును. అభ్యర్థులు పరీక్షలు ప్రారంభించుటకు ముందు అగినంత వ్యవధిలో ముందుగనే హాల్ టిక్కెట్లు వగైరాలు తీసికొనవలెను. (అర్థరుతో)

కె. వి. వి. సుబ్బారావు,
రిజిస్ట్రార్,
యూనివర్సిటీ ఆఫీస్.

తిరుపతి, 1-8-69

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ప్రజాపనుల శాఖ

టెండరు నోటీసు

రు. తిగువ పదవారించిన పనికి తీలువేసిన ... పి.డబ్ల్యు.డి. రిజిస్టర్డు క్లాసు కంట్రాక్టర్లు పద్ధనుండి నిర్ణీత ఫారములో కోరబడుచున్నది.

రిజిస్టర్డు కంట్రాక్టర్లు సూపరింటెండింగు ఇంజనీరు వాల్తేరు సర్కిలు, విశాఖపట్టం—2 వారి కార్యాలయమునకు 2—9—69 వ తేది పనియంకాలము 11-00 గంటలకు అందునట్లుగా పంపవలెను. టెండర్లు అదేరోజున పనియంకాలము 4—30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును.

పనికి సంబంధించిన టెండరు పత్రములకు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో, పనిచేయు సమయములో తేది 6—9—69 నుండి 24—9—69 వరకు ప్రతి ఒకటికి రు. 10—30 పైసలు చొప్పున రుసుము చెలావాడ్డారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీకాకుళం డివిజను, శ్రీకాకుళం వారి టెండరుగా P. W. XXXVII రెవెన్యూ రెవెన్యులో రుసుము చెల్లించి పనాను టెండరుపత్రములో జతపరచి పంపవచ్చును. చలానా లేని టెండరు పత్రములు పోస్టుద్వారా పంపబడవు.

టెండరు ఫారముల దరఖాస్తులు తేది 2—9—69 లోగా అందునట్లు పంపగలరు. సాధారణముగా తేది 12—9—69 కి చేరిన దరఖాస్తులు అంగీకరించబడవు.

(1) పనిపేరు: శ్రీకాకుళంజిల్లాలో దుమంగివూరు వద్ద కిరండాలబట్టీ అనే చోటవును నిర్మించుట.

బిజినా డిపాజిట్టు: రు. 2875/—.

కాంట్రాక్టు: కె—2.

టెండరు ఫారం ధర: రు. 10—30పై.

(సం) కె. జగన్నాథరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు
వాల్తేరు సర్కిలు, పి. డబ్ల్యు. డి.
విశాఖపట్టం—2.

తెనాలి సాంకేతిక సంస్థ సీట్లుసంఖ్య

పెంచుదలకోరుతూ శాసన సభ్యులంచే వినతిపత్రం

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాదు, ఆగస్టు 25. [illegible] సభ్యులు మూడున్నర సంవత్సరాలుగా [illegible] 170 [illegible] కోరినారు. [illegible] శ్రీయులు [illegible] (శ్రీ పి. రామిరెడ్డి (ఎం.ఎల్.సి.) (శ్రీ సి. హెచ్. [illegible] (ఎం.ఎల్.సి.) [illegible] శ్రీ పట్టాభిరామారావు [illegible] కలసి సుమారు [illegible] వినతి పత్రాన్ని సమర్పించారు.

[illegible] గుంటూరు జిల్లాకు [illegible] 11 మంది శాసన సభ్యులు సంతకాలు చేశారు. ప్రతినిధివర్గంలో ఇంకా శ్రీయుతులు, [illegible] వాగాయ్య, యాదగిరి నర్సయ్య, [illegible] వెంకటరత్నయ్య, లింగారెడ్డి, కోన ప్రభాకరరావు, శివరావు బి. జయప్రద మూడా వున్నారు.

తమ కోర్కెను వెంటనే పరిశీలించటానికి ఈ విషయంలో పరిశీలన జరుపటానికి బాయింట్ కమిటీ శ్రీ రంగారావును తెనాలి పంపటానికి డైరెక్టరు అంగీకరించినట్లు శ్రీ కోశయ్య తెలిపారు.

గిరికి తెలంగాణా డిటెన్యూల అభినందన

హైదరాబాద్, ఆగస్టు 25. [illegible] బాద్ జైలులో డిటెన్యూలుగా ఉన్న పలువురు తెలంగాణా శాసన సభ్యులు శ్రీయుతులు జి. గాలారెడ్డి, ఎం. శ్రీనివాసరావు, పి. గోపాల్ రెడ్డి, కె. భూపాలరెడ్డి గార్లు రాష్ట్రపతిగా ఎన్నికైన శ్రీ వి.వి. గిరిని అభినందించారు. తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర వాదులను సమర్థించాలని ప్రతిపాదించిన కూడా వీరు పంపిన [illegible] శ్రీ గిరికి కోరారు.

శాసనసభ్యులతో సేవలో డెమొక్రాటిక్ నాయకుడు శ్రీ పి. రామనాథరావు రాష్ట్రపతి ఎన్నికలో శ్రీ గిరి విజయానికి, జేకేలోని ప్రజాస్వామ్య, అభ్యుదయ శక్తుల విజయంగా అభివర్ణించారు. ఇది ప్రజాస్వామ్య ప్రియులందరు [illegible] అభినందించారు. తెలిపారు.

శ్రీ గిరి ఎన్నికల సందర్భంగా ఆంధ్ర [illegible] శ్రీ పి.వి. నరసింహారావు [illegible] ఇది ప్రజాస్వామ్య పక్షాల విజయమని వర్ణించారు. గౌరవించబడిన శక్తి సామర్థ్యాలు, దక్షత కలిగిన శ్రీ గిరి, దేశంలోని ప్రస్తుత పరిస్థితులలో అధ్యక్షుడవటం అందరికంటే ఎంతో ఎక్కువ కలదన్నారు.

హిదాయతుల్లా పదవీస్వీకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 25 : న్యాయమూర్తి శ్రీ హిదాయతుల్లా నేడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా తమ పదవీబాధ్యతలను తిరిగి స్వీకరించారు.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పూర్ణిల్ ఆంధ్రపత్రిక పనిచేయు వారపత్రిక మరియు దినపత్రికలను వారి వంతు బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ ఏజెంట్లు కావలెను.

ఊరు		జిల్లా
కందుకూరు	—	గుంటూరు
నేటిపాలెం	—	,,
అశ్వారావుపేట	—	ఖమ్మంజిల్లా

సంపాదకుడు. ఆంధ్రపత్రిక.

లాటరీ టిక్కెట్లు

రిజిస్టర్డ్ పోస్టు బిల్లులో — తమిళనాడు 6 వరుసలు రు. 7/- బొంబాయి 4 వరుసలు రు. 5/- కేరళ 6 వరుసలు రు 7/- ఉత్తరప్రదేశ్ 5 లక్షలు 8 వరుసలు రు 9/- 10 రాష్ట్రాల టిక్కెట్లు రు. 10/- అన్ని రాష్ట్రాల లాటరీ టిక్కెట్లు మంచి కమిషన్ మీద మావద్ద లభించును. బ్యాంక్ డ్రాఫ్ లేక ఎం. ఒ. పంపవలెను. వివరాలకు: ఎస్. సుకాలాల్ తెయిన్, 320, తిరువల్లిక్కేణి హైరోడ్, మద్రాసు-5.

మోటార్ ఆక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ మద్రాసు. O. P. No. 613/68.
పిటిషనర్: పొన్నుస్వామి.
రెస్పాండెంట్లు: 1. ఎస్. పి. బి. పి. రంగనాథులు, భూపాలు & కో మిల్ యజమాని, పి. జుబాలు, ఏలూరు తాలూ వి. గో. జిల్లా. 2. ది మద్రాస్ మోటార్ & జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు.
ఎస్. పి. బి. పి. రంగనాథులుకు నోటీసు
పై దావా తేది 30-8-69 కి వాయిదా వేయబడివున్నది. రెస్పాండెంట్ కోర్టుకురానిచో ఈ పిటిషన్ ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.
ఎస్. సీరరామన్, పిటిషనర్ తరపు వకీలు.

టెక్నికల్ టైపింగు

ఈ పాఠశాల Govt. Regd. Authorisation పొందియున్నది. అడిషనలుగా స్టేనోగ్రఫీ, షార్ట్ హాండ్, టెలిప్రింటర్స్, టెలిగ్రఫీ, టెలిఫోన్ ఆపరేటర్స్, టెలిగ్రఫీ మెసెంజర్స్, సిగ్నలర్స్, టైర్‌లెస్ ఆపరేటర్స్ ఉద్యోగములకు టయినింగు పొందుటకు P. U. C., S.S.L.C., H.S.C. & MATRIC (Passed or failed) వారు 1రూ॥MO. పంపిన అడ్మిషనుకు ప్రాస్పెక్టస్ పంపబడును. స్కాలర్ షిప్పులుకూడ గ్రాంటు చేయబడినవి.
Principal, B. T. & T. T. College Guntur-2. (Govt. Regd)

రాజ్యాంగ సవరణ ద్వారా విస్తృతమైన అధికారాలు

తెలంగాణా ప్రాంతీయ సంఘం అభ్యర్థన

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాదు, ఆగస్టు 25. తెలంగాణా ప్రాంతంలో అపరిష్కృత సమస్యలకు పరిష్కారం సమగ్రంగా సేంపించు మామూలు వాతావరణం నెలకొల్పడానికి వీలుగా ప్రజలను ప్రభావితం చేసే రాజకీయ, పరిపాలనా సంబంధమైన చర్యలు తీసుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయసంఘం కోరింది.

ఏగులు పదులు 107.13 కొట్ల రూపాయలుండాలా పుష్కలమని, ఆ మొత్తాన్ని ఆమోదించి వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రాంతీయ సంఘం కోరింది.

తెలంగాణాలో పరిస్థితిపై లేనిస్థు 21 వ తేదీన ఇరిపిన సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో ఈ సంఘం పై చర్యలను కోరింది. ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు ఈ తీర్మానాన్ని నేడు పత్రికా విలేకరులకు విడుదల చేశారు.

ఆ తీర్మానం ఇలా పేర్కొన్నది: "ప్రస్తుతం తెలంగాణాలోవున్న పరిస్థితిని గురించి పరిశీలించి, దానికి ఆమోదప్రదమైన పరిష్కారాన్ని ప్రాంతీయసంఘం ముందు వుంచడానికి ప్రాంతీయ సంఘంచే నిర్ణాటు చేయబడిన 21 మంది సభ్యులుగల సంఘం ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో లోపం, తత్ఫలితంగా మిగులు నిధులు ఏర్పడుట, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పదవులలో పదవుల కేటాయింపులో అన్యాయాలు, ముల్కీ అభ్యర్థులను కొత్తగా పదవులలో నియమించడంలో అన్యాయాలు ప్రస్తుత ఉద్యమానికి కారణాలుగా పేర్కొంటూ, వివిధ అంశాలలో కలిగిన అన్యాయాలు, ప్రభుత్వ నిర్వహణలో వెనకాముకగా పేర్కొనదగిన ప్రభుత్వ నిబంధనలు, నిన్నటివాలు గురి చేసినవని, ఈ అన్యాయాలను తొలగించవలసి వున్నదని పేర్కొన్నది.

"కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలే నిర్ణాటు చేయబడిన పలవో సంఘాలు నిబంధనలో అవసరమైన విశ్వాసాన్ని కలిగించడంలో విఫలమైనవి. రాష్ట్రం విభజనవల్ల ఏర్పడిన అన్ని సమస్యల విషయంలోను వారి వ్యాయస్థాన కోర్కెలను తీర్చడంలో, కేంద్రప్రభుత్వం కూడా విఫలమైన ప్రస్తుత ఆందోళనకు దారి తీసింది.

తెలంగాణా ఉద్యోగుల భయాలను పోగొట్టేందుకు ఎస్. ఆర్. చట్టం ప్రకారం పదవుల నిడుపూపకాల విషయం పరిశీలనకు ఏర్పాటైన పలవో సంఘాలు లోగడ తీసుకున్న నిర్ణయాలన్నింటిని పరిశీలించడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని-కేంద్రప్రభుత్వాన్ని ఈ ప్రాంతీయ సంఘం కోరుతున్నది.

ఎస్. ఆర్. చట్టం కిందకు రాని తెలంగాణా నిబంధనలను పరిశీలించి, వాటి నివారణకు సూచనలు చేయడానికి, సర్వీసుల విభజన విషయంలో కేంద్రప్రభుత్వం ఆదేశాలు అమలు జరపని అంశాలను గురించి పరిశీలించడానికి ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని ప్రాంతీయ సంఘం కోరుతున్నది.

ఆ సంఘానికి రిటైర్డు హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షుడుగా వుండాలని, తెలంగాణా ఆంధ్రలకు చెందిన ఇద్దరు సీనియరు ఆఫీసర్లు సభ్యులుగా ఉండాలని లేదా అదనపు ప్రధాన కార్యదర్శి అధ్యక్షుడుగా తెలంగాణా, ఆంధ్రలకు చెందిన ఇద్దరు సీనియర్ ఆఫీసర్లు సభ్యులుగా ఈ సంఘం ఏర్పడాలని సూచిస్తూన్నది. ప్రాంతీయ సంఘం అధ్యక్షునితోసంప్రతించిన అనంతరం ఈ సంఘాన్ని ఏర్పాటు చేయవచ్చు.

ఇటీవలనే పునర్నిర్మాణం చేయబడిన కేంద్ర—రాష్ట్ర పలవో సంఘం వెంటనే తమని పూర్తి చేసేట్టు ఆదేశించాలని, ఆ సంఘం చేసిన వివాదాస్పదం కాని సిఫార్సులను వెంటనే అమలు జరపాలని ఈ సంఘం కోరుతున్నది.

తెలంగాణా మిగులు నిధుల నిర్ణయం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి ఈ సంఘం విచారం వ్యక్తం చేస్తున్నది.

"రాష్ట్ర ప్రభుత్వం శ్రీ కె. లలిత్ నివేదికపై ప్రాంతీయ సంఘం సమర్పించిన నివేదిక మీద చర్య తీసుకోకుండాను, సమస్య పరిష్కరించకుండాను, భార్గవ సంఘం నియామకానికి దారితీసేట్టు చేసింది.

లోగడ కుదిరిన ఒప్పందాలు, రాష్ట్ర ప్రభుత్వం ప్రాంతీయ సంఘం తీసుకున్న నిర్ణయాలను తరగ దోరకుండా భార్గవ సంఘం పరిశీలనాంశాలు సవరించవలసి ఉన్నది. అందువల్ల భార్గవ సంఘం తుది నివేదిక వెల్లడించవలసి వచ్చి జాప్యం కావచ్చు.

భార్గవ సంఘం నివేదిక ఏప్రిలులోగ 14—4—1969న ప్రాంతీయ సంఘం ఆమోదించబడిన విధంగా తాత్కాలిక సంఘం బదిలికలో సూచించిన మిగులు నిధులనురాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి విడుదల చేయాలని ఈ సంఘం సిఫార్సు చేస్తున్నది.

గత 12 సంవత్సరాల కాలంలోను తెలంగాణా ప్రజలకు జరిగిన అన్యాయాలు, వారి ఇబ్బందులను దృష్టికి తీసుకు రావడంలో విద్యార్థులు నిర్వహించిన ప్రముఖ పాత్రను ప్రాంతీయ సంఘం ప్రశంసిస్తూ, దవర్ణన్యాన్ని విడనాడవలసిందిగా వారికి, తెలంగాణా ఆందోళనకారులకు కూడా విజ్ఞప్తి చేస్తున్నది. లక్ష ఇబ్బందులను పరిష్కరించడానికి తమ శాయశక్తులా కృషి చేస్తున్న నాయకులకు అన్ని విషయాలు ఎదిలి విద్యార్థులు తరగతులకు హాజరు కావాలని ప్రాంతీయ సంఘం విజ్ఞప్తి చేస్తున్నది. సమస్యలకు చర్చలకు అనుకూలవాతావరణాంకల్పించేందుకు వీలుగా నేరనిరోధక చట్టం కింద, ఇతరత్రా, తెలంగాణా ఆందోళన సందర్భంలో అరెస్టయిన డిటెన్యూలందరినీ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సంఘం కోరుతున్నది.

ఈ కింది అంశాలను కూడా ప్రాంతీయ సంఘం పరిధిలోనికి తీసుకొని పరిష్కారం వీలుగా రాజ్యాంగంలోని 371(1) అధికరణాన్ని లేక దాని కింద జారీ చేయబడిన రాష్ట్రపతి ఉత్తర్వులను సవరించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం సూచించాలని ఈ సంఘం సిఫార్సు చేస్తున్నది.

ఆ అంశాలు ఇవి: (1) ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన అనంతరం మాజీ ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వాల నిబంధన సర్వీసుల పరిశీలించి, దానికి ఆమోదప్రదమైన పరిష్కారాన్ని ప్రాంతీయసంఘం ముందు వుంచడానికి ప్రాంతీయ సంఘంచే నిర్ణాటు చేయబడిన 21 మంది సభ్యులుగల సంఘం ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో లోపం, తత్ఫలితంగా మిగులు నిధులు ఏర్పడడం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పదవులలో పదవుల కేటాయింపులో అన్యాయాలు, ముల్కీ అభ్యర్థులను కొత్తగా పదవులలో నియమించడంలో అన్యాయాలు ప్రస్తుత ఉద్యమానికి కారణాలుగా పేర్కొంటూ, వివిధ అంశాలలో కలిగిన అన్యాయాలు, ప్రభుత్వ నిర్వహణలో వెనకాముకగా పేర్కొనదగిన ప్రభుత్వ నిబంధనలు, నిన్నటివాలు గురి చేసినవని, ఈ అన్యాయాలను తొలగించవలసి వున్నదని పేర్కొన్నది.

"కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలే నిర్ణాటు చేయబడిన పలవో సంఘాలు నిబంధనలో అవసరమైన విశ్వాసాన్ని కలిగించడంలో విఫలమైనవి. రాష్ట్రం విభజనవల్ల ఏర్పడిన అన్ని సమస్యల విషయంలోను వారి వ్యాయస్థాన కోర్కెలను తీర్చడంలో, కేంద్రప్రభుత్వం కూడా విఫలమైన ప్రస్తుత ఆందోళనకు దారి తీసింది.

ప్రస్తుత పరిస్థితులలో అపరిష్కృత సమస్యల పరిష్కారానికిగాను మామూలు పరిస్థితులు నెలకొల్పేందుకు ప్రజల సమస్యలను ఆకట్టుకోడానికిగాను రాజీలు, పరిపాలనా సంబంధమైన చర్యలు గైకొనాలని ఈ సంఘం గట్టిగా అభిప్రాయ పడుతున్నది.

పై సిఫార్సులను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వెంటనే ఆమోదించి అమలు జరపాలని ఈ సంఘం గట్టిగా కోరుతున్నది."

తెలంగాణా సమస్యను గురించి చర్చించడానికి ప్రాంతీయ సంఘం సిఫార్సుల అమలుకు తగిన చర్యలు తీసుకోవడానికి అధికారులను గురించి నిచ్చ చెప్పడానికిగాను, ప్రధానమంత్రి, దేశీ జూంగమంత్రి, కాంగ్రెస్ అధ్యక్షుడు, తదితరులను కలుసుకోనేందుకు శ్రీ చొక్కారావు నేడు ఢిల్లీ వెడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు భంగం కలుగని విధంగా సమస్య పరిష్కార మార్గాన్ని కనుగొనే విషయాన్ని తెలంగాణా నాయకులు, ఉద్యమ నాయకులతో చర్చలు జరపడానికి తాను సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను శ్రీ చొక్కారావు దృష్టికి లేగా ముందు షరతులు ఉండరాదని ముందుగా ఎలాంటి అభిప్రాయం నిర్ధారణకోకుండా చర్చలు జరపాలని ఆయన అన్నారు.

డిటెన్యూలవిడుదల: హైకోర్టు ఉత్తర్వు

(1 వ పేజీ తరువాయి

[illegible] ఉన్నారు.

నేడు తీర్పు ఇచ్చిన హైకోర్టు డివిజన్ బెంచిలో ప్రధాన న్యాయమూర్తి శ్రీ కుమారస్వామి, జడ్జీమూర్తి రామచంద్రరావుగార్లు ఉన్నారు.

డిటెన్యూలకు విధించిన నిర్బంధాన్ని తొలగించుకోడానికి అవకాశం కల్పించలేదని న్యాయమూర్తులు తమ తీర్పులో పేర్కొన్నారు. పై 34 మంది అరెస్టుకు చూపించిన కారణాలలో ఒకటి శాంతిభద్రతల నిర్వహణ విషయంలో ఆసంగతం ఉన్నదన్నారు.

సవిమీదట సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోడానికి రాష్ట్రప్రభుత్వం వెంటనే అనుమతి కోరింది. అప్పీలును నేటి మధ్యాహ్నం 2—15 గంటలకు విచారిస్తారు. ఈ అనుమతి లభించేలోగా డిటెన్యూల విడుదల ఉత్తర్వును తాత్కాలికంగా నిలుపుదల చేయాలని కూడా ప్రభుత్వం కోర్టువారిని కోరుతోంది.

సుప్రీంకోర్టుకు అప్పీలు

అనుమతి నిరాకరణ

హైదరాబాదు, ఆగస్టు 25: డిటెన్యూల విడుదల నిలిపివేస్తూ హైకోర్టు ఉత్తర్వుపై సుప్రీం కోర్టుకు అప్పీలు చేయడానికి రాష్ట్రప్రభుత్వం సమర్పించిన పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు తోసి పుచ్చింది.

డిటెన్యూల విడుదలను నిలుపుదల చేయాలని కోరే అభ్యర్థనను కూడా తోసిపుచ్చారు.

రాష్ట్రప్రభుత్వం అప్పీలు సుప్రీంకోర్టుచే తోసివేత

న్యూఢిల్లీ, ఆగస్టు 25: నిర్బంధంలో గల డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ కొండ లక్ష్మణ బాపూజీ మరి 17 మంది తెలంగాణా నాయకులను హేబియస్ కార్పస్ దరఖాస్తుల విచారించే సమయంలో కోర్టులో హాజరుపరచలేదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వు చేసింది. ఆ ఉత్తర్వు పై సుప్రీం కోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పీలు చేసిన అప్పీళ్లను సుప్రీం కోర్టువారు నేడు తోసిపుచ్చారు.

నేటి ఉదయం హైకోర్టు వారు తీర్పు చెప్పుతూ డిటెన్యూల విడుదలకు ఉత్తర్వు చేశారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపు న్యాయవాది చెప్పిన తరువాత కోర్టువారు తమ నిర్ణయాన్ని చెప్పారు. డిటెన్యూల విడుదల చేసిన తరువాత సుప్రీం కోర్టు వారి ముందు అపరిష్కృతంగా ఉన్న న్యాయశాస్త్ర సమస్య నిరర్థకమైందన్నారు.

అయితే డిటెన్యూల కోర్టు ఆవరణలో విడుదల చేయలేదు. విడుదలను గురించి ఆంధ్రప్రభుత్వానుండి డిటెన్యూలు ఉన్న జైలు అధికారులకు యిలాంటి సర్క్యులరేదీ తెలుస్తున్నది.

డాక్టర్ చెన్నారెడ్డి, ఆయన సహచరుల శ్రేయోభిలాషులు మిత్రులు, కోర్టు వెలుపల హర్షాలు వెలిబుచ్చారు.

ప్రత్యేక తెలంగాణ ఆందోళన సందర్భంగా తెలంగాణా నాయకుల నిర్బంధించడం జరిగింది వారు హైకోర్టులో హేబియస్‌కార్పస్ దరఖాస్తులు దాఖలు చేశారు. వారి అభ్యర్థనపై దరఖాస్తుల విచారణ జరిపే టప్పుడువారిని పోజరు పరచాలని కోర్టు ఉత్తర్వు చేసింది.

వారిని కోర్టులో హాజరుపరచడం శాంతి భద్రతల సమస్యను సృష్టిస్తుందని వాదించిన రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు అప్పీలు చేసింది. హైకోర్టు ఉత్తర్వును సుప్రీంకోర్టు నిలుపుదల చేసింది.

మాము హాజరు కాకుండా హైకోర్టు హేబియస్‌కార్పస్ దరఖాస్తులు వినడానికి డిటెన్యూలు సమర్పిస్తే హేబియస్‌కార్పస్ పిటిషన్లను విచారించవచ్చునని 'స్టే' యిస్తూ సుప్రీంకోర్టు పేర్కొన్నది.

ఆ విధంగా డిటెన్యూలు లేకుండానే హైకోర్టువారు దరఖాస్తులు విచారించారు. సుప్రీం కోర్టులో తమ కేసులు తాము వాదించుకుంటామని ప్రభుత్వ అప్పీల విచారణ ప్రారంభానికి ముందుగానే డిటెన్యూలు కోరారు. ఆ అభ్యర్థనను సుప్రీంకోర్టువారు మంజూరు చేశారు. అందుపై డిటెన్యూలు యిక్కడకు తీసుకు రాబడినారు.

భారత భూభాగం మీదుగా పాకిస్తాన్‌కు చైనా బిడారి బృందం

50 ఒంటెల మీదుగా సరుకులు వేసుకుని వచ్చినట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 25 : పాకిస్తానీ దురాక్రమణక్రింద ఉన్న భారత భూభాగం గిల్గిట్ ప్రాంతంగుండా చైనా బిడారి బృందం ఒకటి మొట్టమొదటిసారిగా మింటకా కనుమమీదుగా విన్న పాకిస్తాన్ చేరుకున్నది.

వస్త్రమార్పిడి పద్ధతిని వ్యాపారం చేసేందుకు 50 ఒంటెలమీద సరుకులు వేసుకుని చైనా బిడారులు వచ్చారని పాకిస్తాన్ రేడియో ఈ ఉదయం తెలియజేసింది. అయితే చైనా బిడారులు తెచ్చిన సరుకు లేమిటో అది చెప్పడంచేయలేదు. వస్త్రమార్పిడి పద్ధతిన పాకిస్తాన్ వ్యాపారం చేయుమన్న సరుకులలో మూలికలు మొదలు శస్త్రచికిత్సా పరికరాల వరకు ఉన్నవని అది వివరించింది.

మింటకా కనుమమీదుగా 456 మైళ్లు పొడవునగల బిడారి మార్గం ప్రస్తుతం పాకిస్తానీ దురాక్రమణక్రింద ఉన్న భారతభూభాగం గుండా పోతుందని తన ప్రతినిధి తెలియజేసినట్లు ఆకాశవాణి ఈ ఉదయం ఉటంకించింది.

1967 అక్టోబరు మాసంలో చైనా, పాకిస్తాన్ దేశాలు సరిహద్దు వర్తక ఒప్పందాన్ని కుదుర్చుకోవడంతో కరకోరం పర్వత శ్రేణిలోని కనుమగుండా చైనాలోని సింకియాంగ్ రాష్ట్రానికి, పాకిస్తాన్‌కు "సిల్క్ మార్గం" ఏర్పరచుకునేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి.

15 మంది ఇజేలీ గూఢచారులు ఉరి

ఇరాక్ ప్రభుత్వం ఛర్య

బీరుట్, ఆగస్టు 25 : ఇజ్రేలీ గూఢచారులుగా పేర్కొనబడిన 15 మందికి నేటి తెల్లవారుఝామున బాగ్దాద్‌లో మరణశిక్షను అమలుజరిపినట్లు బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

వీరిలో ఆరుగురిని (ఇందులో అయిగురు సైనికులు) బాగ్దాద్‌నగరం వెలుపల కాల్చి చంపారు. మిగిలిన 9 మందిని బాగ్దాద్ సెంట్రల్ జైలులో ఉరి తీశారు.

ఇజేలీ కోసం అమెరికా కేంద్ర గూఢచారి సంస్థ కోసం గూఢచారి పనులు జరుపుతున్నందుకు ఇరాక్ విప్లవ న్యాయస్థానం వీరికి మరణశిక్ష విధించింది.

దీనితో ఇంతవరకు ఇలా కాల్చివేయబడిన వారి, ఉరితీయబడినవారి సంఖ్

ప్రధాని విచారాన్ని వ్యక్తం చేయాలి

చవాన్ సూచన: ఇందిరాగాంధి తిరస్కృతి: కార్యవర్గంలో సిండికేట్ వ్యూహం తెలియని స్థితి

న్యూఢిల్లీ, ఆగస్టు 25

కాంగ్రెసుపార్టీ కేంద్ర కార్యవర్గం నేడు ఇక్కడ జరుగనున్న అతిముఖ్యమైన, క్లిష్టమైన సమావేశంలో ఎలా తాలు ఏవిధంగా వుంటాయో ఇంతవరకు ఇదమిత్థంగా తేలలేదు కాంగ్రెసులోని రెండు ప్రత్యర్థివర్గ 'శిబిరాలలోను' నిన్న ముమ్మరంగా చర్చలు సాగాయి.

శ్రీమతి ఇందిరాగాంధితో శ్రీ వై. బి. చవాన్ నిన్న జరిపిన సమావేశం సత్ఫలితాలనివ్వలేదని వెల్లడైనది.

పార్టీ సమస్యలకి వ్యతిరేకంగా వ్యవహరించినందుకు 'విచారం' వ్యక్తపరచవలసిందిగా శ్రీ చవాన్ శ్రీమతి గాంధికి సూచించారని, లోగడ కొన్ని సందర్భాలలో ఆగ్రహాలకు లోనే 'విచారం' వెలబుచ్చారని ఉటంకించినట్లు తెలియవచ్చింది.

శ్రీ చవాన్ చేసిన సూచనను శ్రీమతి గాంధి నిరాకరించారని, రెండు జరిగిన కార్యవర్గ సమావేశంలో బృందంగా వ్యవహరించవలదని తెలుస్తున్నది.

ఇటీవల జరిగిన రాష్ట్రపతి ఎన్నికలలో వోటింగు స్వేచ్ఛ కోరిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్న సమస్య పై చర్చించడానికి కార్యవర్గం సమావేశమవుతున్నది.

నిన్న రాత్రి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కేంద్రమంత్రి శ్రీ వై. బి. చవాన్ కలుసుకుని అతి ముఖ్యమైన చర్చలు జరిపినట్లు తెలియవచ్చింది. శ్రీ చవాన్ ప్రస్తుతం పార్టీలో నెలకొన్న తీవ్ర సంక్షోభాన్ని పరిష్కరించడానికి మధ్యవర్తి పాత్ర నిర్వహిస్తున్నారు. శ్రీ చవాన్ నిన్న కొంతమంది ముఖ్యమంత్రులను కలుసుకుని సంభాషణలు జరిపారు. ఈ ముఖ్యమంత్రుల నేడు కార్యవర్గ సమావేశానికి హాజరవుతున్నారు.

'సిండికేట్' ఇంతవరకు తన వ్యూహాన్ని సిద్ధం చేయనట్లు కనబడుతున్నది.

వోటింగు స్వేచ్ఛ కోరిన వారిని అతికఠినంగా శిక్షించే తీర్మానం ముసాయిదాను 'సిండికేట్' వర్గీయులు ఇంతవరకు తయారుచేయక పోవడమే ఇందుకు కారణంగా భావించబడుతున్నది. నేడు ఇక్కడకు రానున్న శ్రీ దేవరాజ్ కోసం వారు వేచివున్నట్లు తెలుస్తున్నది.

నిన్న శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని సంభాషణలు జరిపిన ముఖ్యులలో శ్రీయుతులు గుల్జారీలాల్ నందా, ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, దినేష్‌సింగ్, ఉత్తరప్రదేశ్ పి. సి. సి. అధ్యక్షుడు కమలాపతి త్రిపాఠీలు వున్నారు.

శ్రీ దినేష్‌సింగ్, శ్రీ త్రిపాఠీలు కలిసి వెళ్ళి ప్రధానిని కలుసుకున్నారు. వీరు గాక పెక్కు మంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు నిన్న ఉదయం బృందాలుగా వెళ్ళి ప్రధానిని కలుసుకుని తమ మద్దతు ప్రకటించారు.

శ్రీ మనుభాయ్ షేఠ్ ఇంటిలో 'సిండికేట్' మద్దతుదారులు సమావేశమై వోటింగు స్వేచ్ఛ కోరిన వారిపై క్రమశిక్షణచర్యలు తీసుకోవాలని కోరుతున్న తీర్మానాన్ని ఆమోదించారు.

కాంగ్రెసు కార్యవర్గం ప్రధాని ప్రభృతులపై చర్య తీసుకోవడంలో విఫలమైతే తాము తమ పదవులకు రాజీనామా చేయగలమని వీరు హెచ్చరించారు.

శ్రీ నిజలింగప్పను నిన్న కలుసుకుని సంభాషణలు జరిపిన వారిలో శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ అతుల్యఘోష్‌లు వున్నారు.

సామరస్య సాధనలో కొత్త పరిణామాలేవీ లేవని శ్రీ నిజలింగప్ప నిన్న సాయంత్రం చెప్పారు.

ప్రధాని ప్రభృతుల పై చర్య తీసుకోవాలని గట్టిగా కోరుతున్న కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ నిజలింగప్పకు నిన్న ఒక లేఖ వ్రాసారు. పార్టీలో క్రమశిక్షణరాహిత్యాన్ని అణచివేసే విధంగా నేడు గట్టి చర్యలు తీసుకోనలేకపోతే తాము యిదేవిధంగా వ్యవహరించగలమని హెచ్చరించారు.

క్రమశిక్షణ పాటించలేకపోతే పార్టీ రెండుగా విడిపోవడం సమంజసమని శ్రీ ఎస్. ఎస్. మిశ్రా అన్నారు.

ప్రధాని ప్రభృతులపై ఎలాంటి చర్య తీసుకున్నా 'పెద్ద ప్రమాదం రాబడుని' ఏకైక బెంగాలీ కాంగ్రెసు శాసన సభ పార్టీ నాయకుడు శ్రీ సిద్ధార్థశంకరరే నిన్న శ్రీ నిజలింగప్పకు ఢిల్లీ లేఖలో హెచ్చరించారు.

కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

డి. శర్మ, కె. సి. అబ్రహాం.

నిజలి గప్పు ప్రసంగంతో సమావేశం ప్రారంభం

శ్రీ నిజలింగప్ప ప్రసంగంతో సమావేశం ప్రారంభమైనదని శ్రీ సాదిక్‌అలీ చెప్పారు. సంఘటనల పరిణామాలను, తమపై వచ్చిన ఆరోపణలను ఆయన వివరించారు. తర్వాత ఇతర నాయకులు మాట్లాడారు.

చవాన్ జోక్యం

దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ జోక్యం చేసికొని, కాంగ్రెసువాదులు కలిసి కట్టుగా పని చేయడానికి, పార్టీ సమైక్యంగా ఉండడానికి తగిన వాతావరణాన్ని సృష్టించవలసిన అవసరాన్ని వాళ్ళకి చెప్పారని శ్రీ సాదిక్ అలీ తెలిపారు.

శ్రీ చవాన్ ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానంపై కార్యవర్గం అప్పుడు చర్చను ప్రారంభించింది.

నమ్మకానికి సంబంధించిన ముసాయిదా తీర్మానంపై గట్టిపైన నేడు చర్చించి, ఆమోదించడం జరిగింది.

శ్రీ చవాన్ ముసాయిదా తీర్మానాన్నిపూర్తిగా ఆమోదించారా, లేక కొన్ని మార్పులు చేశారా అని ప్రశ్నించగా, వివరాలలోనికి వెళ్లబట్టని శ్రీ సాదిక్ అలీ కోరారు.

ప్రశ్న: మరో తీర్మానం ఏదయినా ఉందా?

సాదిక్‌అలీ: లేదు. తీర్మానంలో చెప్పినట్టుగా మార్పు ఏదీ జరిగినట్లు నాకు గుర్తు లేదు.

సాగర్ క్రింద నవంబర్ నాటికి 9.5 లక్షల ఎకరాలు సాగు

ఉపముఖ్యమంత్రి నరసింగరావు వెల్లడి

హైదరాబాదు, ఆగస్టు 25: నాగార్జున సాగర్ డాం క్రింద వచ్చే నవంబరు నాటికి తొమ్మిదిన్నర లక్షల ఎకరాల భూమి సాగుదారులని ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నిన్న చెప్పారు.

ఈ మొత్తం 20.5 లక్షల ఎకరాలను సాగులోనికి తేవడం యీ డాం లక్ష్యం. వచ్చే నవంబర్ నాటికి యీ లక్ష్యంలో దాదాపు పదో శాతం భూమి సాగులోనికి వస్తుంది.

నాగార్జునసాగర్ పద్ద ఇంజనీర్ల సంస్థ వార్షిక సమావేశాన్ని శ్రీ నరసింగరావు ప్రారంభిస్తూ, యీ ప్రాజెక్టు నుంచి ఇంత వరకు 7.5 లక్షల ఎకరాలకు నీరును సరఫరా చేశారన్నారు.

తెలంగాణాకు న్యాయం కలిగించే రీతిలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్వరూపాన్ని మార్చారన్న ప్రచారాన్ని శ్రీ నరసింగరావు ఖండించారు. పోచంపాడు ప్రాజెక్టు ప్లానులను తెలంగాణాకు న్యాయం కలిగే విధంగా మార్చారన్న వాదనను కూడా ఆయన ఖండించారు.

18 లక్షల ఎకరాలకు పైగా సాగుకు వీలుగా గోదావరిపై పోచంపాడు వద్ద ఒక పెద్ద ప్రాజెక్టును కట్టాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మొదట తలపెట్టిందనీ, కాని మహారాష్ట్ర అభ్యంతరం వల్లను, 1963 నాటి జలాల అవార్డువల్లను యీ ప్రాజెక్టు పరిమాణాన్ని తగ్గించవలసిన వచ్చిందనీ శ్రీ నరసింగరావు చెప్పారు.

ప్రాజెక్టు పని ఆలస్యం 1960 లోనే ప్రారంభమైన ఉండేదిరా, అభిరుచ్చణంలో మహారాష్ట్ర ప్రభుత్వం వారును మార్చివేసింది అన్నారు.

అవార్డు ప్రకారం, 5.4 లక్షల ఎకరాల సాగుకు బదులుగా 66 టి. ఎం. సి. నీటిని ఉపయోగించుకునే మధ్యతరహా ప్రాజెక్టుగా దీనిని నిర్మించవలసి ఉంటుందని. (యు. ఎన్. ఐ)

తెలంగా - డిజెన్యూల కారుకు పరామర్శ

ఏ యూరు, తాడేపల్లి గూడెం మధ్య

హైదరాబాదు, ఆగస్టు 25 తెలంగాణా డిటెన్యూలు తాడేపల్లి నుంచి హైదరాబాదు తీసుకు వెడుతున్న కారులో ఒకటి పల్టీ తగిలి పూడ్చి, ఏలూరు మధ్య జరిగిన ప్రమాదానికి లోనయింది. క్షతగాత్రులకి అవసరమైన సహాయం అందించి వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదాన్ని గురించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి సహాయం అందించారు.

నేడు హైకోర్టులో హాజరు కావలసి ఉన్న 12 మంది డిటెన్యూలను నిన్నటి రాత్రి తీసుకు వచ్చారు. డిటెన్యూలు రాకలకు మీద హెబియస్ కార్పస్ దరఖాస్తులపై హైకోర్టు నేడు తీర్పు వెలువరించి ఉంది.

రాష్ట్రపతిపాలన విరమించాలి

ఆందోళనవిరమణ విషయంలో మదన్ మోహన్ విజ్ఞప్తి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 25: ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించినందుకు కేంద్రం విచ్ఛిన్నంగా పోయి ఒక్కసారిగా ప్రత్యేక తెలంగాణా కోసం ఆందోళన నిరవధికంగా జరుగదని తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ మదన్‌మోహన్ ప్రకటించారు.

హైకోర్టు ఉత్తర్వు ఆధారంగా శ్రీ మదన్ మోహన్‌ను నేడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ప్రజాసమితి కార్యవరణ సంఘం త్వరలో సమావేశమవుతుందని భవిష్యత్తు కార్యక్రమం చర్చకోసం యీ సమావేశం జరుగుతుందని అన్నారు.

రాజధానికి డిటెన్యూలను తీసుకు వస్తున్న కారు తాడేపల్లిగూడెం సమీపంలో నిన్న కాలువలో పడిన సంఘటనను ఆయన ప్రస్తావించారు. అది విద్రోహచర్యగా పేర్కొన్నారు. తెలంగాణా ప్రజాసమితి నాయకుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నదన్నారు. స్వస్థతగా లేని కొంత మంది డిటెన్యూలను బారులో తీసుకు వెళ్లవద్దని విమానంలో తీసుకు వెళ్లవలసిందిగా యిచ్చిన వైద్య సలహాను ప్రభుత్వం విస్మరించిందన్నారు.

ఆంధ్రలో సామాన్యులు తెలంగాణా ప్రజల పట్ల ఆసక్తిని అనురాగాన్ని కలిగి ఉన్నారని, ఉభయ ప్రాంతాల వారి మధ్య రాజకీయ పెద్దలు విద్వేషాన్ని రెచ్చగొడ్తున్నారని శ్రీ మదన్‌మోహన్ అన్నారు. రాజకీయులనా నిజి పడడం ద్వారా ప్రజలు సాధించవచ్చు అనే ఆశాన్ని ఆంధ్ర సోదరులు కూడా అంగీకరిస్తున్నారు.

—o—

తమిళనాడు ఎ.ఐ.సి.సి. సభ్యులకు ప్రధాని లేఖ

మద్రాసు, ఆగస్టు 25: ఇటీవలి రాజకీయ సంఘటనలలో తమ పాత్రను వివరిస్తూ కాంగ్రెసు విధానాలకు, కార్యక్రమాలకు, సంస్థ సమైక్యతకు తాము కట్టుబడి ఉంటామని నివేదిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమిళనాడుకు చెందిన ఎ. ఐ. సి. సి. సభ్యులకు తమిళంలో వ్రాసిన లేఖలో వివరించారు.

శ్రీమతి ఇందిరాగాంధి తమ సంతకం తమిళంలో చేశారు.

మార్క్సిస్టుల వైఖరి వలననే కేరళ ఫ్రంట్ లో చీలిక

ముస్లింలీగ్ నిశిత విమర్శ: వివిధ పార్టీల పరస్పర నిందారోపణలు

త్రివేండ్రం, ఆగస్టు 25: కేరళ యునైటెడ్ ఫ్రంట్ విచ్ఛిన్నం జరగడానికి కారణం కేరళలో ప్రధాన ప్రతిపక్షమైన మార్క్సిస్టులేనని కారణమని కేరళ ముస్లింలీగ్ స్పష్టం చేసింది.

యునైటెడ్ ఫ్రంటును విచ్ఛిన్నం చేసి ప్రయత్నాన్ని పరిమంచడానికి గా పోయిన్న రాత్రి ఇచ్చిన జరిగిన లీగ్ కార్యవర్గ అత్యవసర సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

మార్క్సిస్టు పార్టీ మొండి వైఖరి వలన శాసనసభ ఫ్రంట్ ఎక్కడలోను సమన్వయం సంఘంలోను సంయుక్త పార్లమెంటరీ పార్టీలోను ప్రతిష్టంభన ఏర్పడి ఉన్నదని అని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రస్తుతం ఏర్పడిన క్లిష్టపరిస్థితి దృష్ట్యా త్రివేంద్రంలో సెప్టెంబర్ 4వ తేదీన ముస్లింలీగ్ ఫ్రంట్‌లోని ఇతర పార్టీలతో భవిష్యత్ కార్యక్రమం గురించి సమాలోచనలు కొనసాగిస్తుందని కూడా ఆ తీర్మానంలో ప్రతిపాదించారు.

ముస్లింలీగు కార్యవర్గం నిన్నటి సమావేశంలో 10 పుటల సుదీర్ఘమైన తీర్మానం ఆమోదించింది. సుమారు మూడు సంవత్సరాల క్రితం యునైటెడ్ ఫ్రంట్ అధికారంలోనికి వచ్చినప్పటినుండి ఫ్రంట్‌లోని ఇతర పార్టీల నాయకులను వ్యక్తిగతంగా తిట్టటమే మార్క్సిస్టు పార్టీపనిగా పెట్టుకొన్నదని ఆ తీర్మానంలో విమర్శించింది.

రాష్ట్ర మంత్రివర్గాన్ని పడగొట్టడానికి ముస్లింలీగ్ ఇతర పార్టీలలో కలిసి కుట్ర పన్నుతున్నట్లు మార్క్సిస్టుల ఆరోపణలను తీర్మానంలో నిరాధారం అండించారు. మార్క్సిస్టులు ఇవి విషయంలో కూడా ఇలాటి ఆరోపణ లనే శ్రీ గోవిందన్‌నాయర్, శ్రీ థాబర్ (మిత. కమ్యూ. మంత్రులు), శ్రీ కుంజు(వి.ఎస్.సి. మంత్రి)లపై చేశారని ఆ తీర్మానంలో విమర్శించారు.

శ్రీ కుంజుపండి తీసుకున్న ఆర్థిక శాఖను తిరిగి ఆయన పార్టీ అయిన ఇండియన్ సోషలిస్టు పార్టీకే అప్పజెప్పాలని కూడ ఆ తీర్మానంలో కోరారు.

అనేకమంది మంత్రులపై వస్తున్న అవినీతి ఆరోపణల కారణంగా శాసనసభ ముందు ఉన్న ప్రజా నాయకులపై అవినీతి ఆరోపణల వివరణ బిల్లును త్వరగా ఆమోదించడానికి చర్యలు తీసుకోవాలని లీగ్ గట్టిగా కోరుతున్నదని కూడ ఆ తీర్మానంలో స్పష్టం చేశారు.

సంవత్సరం క్రితం సెంట్రల్ కమిటీ నివేదిక సమర్పించిన పంచాయితీరాజ్య బిల్లును శాసనసభ ఆమోదించకపోవటానికి మార్క్సిస్టు పార్టీ అవరోధం కల్పిస్తున్నదనీ, భూసంస్కరణల బిల్లుకు ప్రాతినిధ్యం ఇవ్వాలని పట్టుబడుతూనే, ఆ బిల్లును మార్క్సిస్టు మంత్రి శ్రీమతి గౌరి అడ్డుకున్నారనీ కూడా లీగ్ నిరసించింది.

అవినీతి ఆరోపణలపై వివరణ జరిపించాలని కోరుతూ ఆగస్టు 22వ శాసనసభలో ప్రతిపాదించబడిన తీర్మానాన్ని తాము బలపరుస్తున్నామని లీగ్ బహిరంగంగానే చెప్పాలనీ, శాసనసభలో మార్క్సిస్టులు చేసిన తీవ్రమైన అల్లరుల వలన ఆ తీర్మానం ఆమోదింపబడలేదనీ లీగ్ కార్యవర్గం నిరసించింది.

మార్క్సిస్టులకు మద్దతువద్దు ఆర్. ఎస్. సి. నిర్ణయం

కె.టి.సి. పార్టీ ఆరోగ్య మంత్రి శ్రీ వెలింగ్‌టన్ పై వచ్చిన ఆరోపణల పై విచారణ జరిపించాలని గట్టిగా పట్టుబట్టాలనీ, ఈ విషయంలో మార్క్సిస్టు పార్టీకి ఎటువంటి మద్దతును ఇవ్వరాదని రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అబిద్ కుమార్ చౌధురి (ఎం.పి.) తమ పార్టీ కేరళ నిభాగానికి తంతి ద్వారా ఆదేశాలు జారీచేసినట్లు తెలుస్తున్నది.

మంత్రి శ్రీ వెలింగ్‌టన్‌పై వెంటనే న్యాయవిచారణ జరిపించాలని కోరుతూ ఏ

'ఎన్నికల చట్టం సవరణబిల్లును దుర్వినియోగం చేయము'

రాజ్యసభలో మంత్రి శ్రీ శుక్లా హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 25: నేరాలు, వస్తువుల కొనుగోలు సవరణ బిల్లును ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకు దుర్వినియోగ పరచరాదని నేడు రాజ్యసభలో దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ వి. సి. శుక్లా చెప్పారు.

ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ఈ బిల్లుపై అనుసరించిన విధానం మధ్య ఎంతగానో అన్నారు. [illegible] ఆరోపణలు [illegible] ఉద్దేశించి [illegible] బిల్లు [illegible] రాజ్యాంగం [illegible] నేడు సవరణలు [illegible] ముగిసింది.

ప్రతిపక్షాలలో పలువురు [illegible] ఈ బిల్లుపై [illegible] ఈ బిల్లుపై [illegible] ప్రభుత్వం [illegible] అన్నారు. [illegible] ప్రభుత్వం [illegible] అన్నారు. [illegible] ఈ బిల్లు [illegible] ఆరోపణలు [illegible] ఈ బిల్లు [illegible] ఆరోపణలు [illegible] ఈ బిల్లు [illegible] ఆరోపణలు

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసు నం. శ్రావణ శు చతుర్దశి 1969 సం. ఆగస్టు 26 మంగళవారం ఇష్ట: దుర్ముహూర్తము: సా. 7.10, శ్రవ: సా. 12.6, వర్జ్యం: సా 3.42 మొదలు 5.8 వరకు.

1969 సం. ఆగస్టు 27 బుధవారం యమ: పూర్ణిమ: సా. 4.2, ధనిష్ట: సా. 9.34 వర్జ్యం: సా. 4.17 మొదలు 5.45 వరకు.

ఆంధ్రపత్రిక

దురలేయని యొనరించిన
దివర యత్నియము తన మనంబునకగు దా
గొరులకు నని సేయుకునికి
రాయణము పరమధర్మ పథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ విశ్వావసు నం. శ్రావణ శు. చతుర్దశి
మంగళవారం

బడ్జెట్ ప్రసంగం

రాష్ట్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం చేసినప్పుడు ఆ ప్రసంగంలో రాష్ట్రంయొక్క ఆర్థిక పరిస్థితి, ఇంకా ఇతరమైన పరిణామాలు ప్రతిబింబించగలవని ఎవరైనా అనుకుంటారు. అది సహజం. కాని ఆంధ్రప్రదేశ్ నూతన ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి చేసివున్న బడ్జెట్ ప్రసంగంలో అటువంటిది ఏమీ వ్యక్తంకాలేదు. పైగా ఆ ప్రసంగం బజారు బిల్లును సమీక్షిస్తున్నట్టువుంది.

ఇప్పటికి దాదాపు ఆరునెలల్లోనట "వోట్ ఆన్ అకౌంటు" పద్ధ శాసనసభ తాత్కాలిక బడ్జెట్టును ఆమోదించిన అనంతరం నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో అనేకమైన పరిణామాలు సంభవించాయి. అభివృద్ధి నిమిత్తం ప్రభుత్వం చేసే వ్యయాన్ని గురించి వివాదాలు పరిగాయి. రాష్ట్రంలో ఇప్పుడు ప్రాంతీయమైన దృష్టి అధికం అయిపోయింది. ఆ యా ప్రాంతాల ప్రజలకు తమతమ ప్రాంతాలలో జరిగే పనులను గురించి ఒక విధమైన సంతృప్తి కలగాలన్నా, రాష్ట్ర ఆర్థికమంత్రి తమ ఈ ప్రసంగంలో రాష్ట్రం ఆదాయంలో ఏ ప్రాంతం ఆదాయం ఎంతో, ఏ ప్రాంతంలో ఖర్చు ఎంతో కూడా, వివరంగా పేరు-ఇది పేరు ఎట్లా అవుతాయో తెలియకుండావుంది. నెనకబడిన ప్రాంతాలన్నవి ఎక్కడవున్నా - రాష్ట్రంలో ఎక్కడవున్నా - వెనకబడిన ప్రాంతాలేవానిలోప్రాంతాన్ని బట్టి తారతమ్యాలు ఎంపడంలో అర్థంలేదు.

చంద్రశిలల చయస్సు 350 కోట్ల సంవత్సరాలు

హూస్టన్, ఆగస్టు 25 : అపోలో-11 చంద్రనాయుల తీసుకుని వచ్చిన చంద్రశిలలు 350 కోట్ల సంవత్సరాల నాటివని ఇక్కడి లూనార్ ఎరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ విలియమ్ హాన్ వెల్లడించారు.

పలుగురు శాస్త్రవేత్తలు ఈ శిలలను పరిశీలించి వాటి "వయస్సు"ను పై విధంగా నిర్ధారించారని ఆయన చెప్పారు.

భూమిమీద అతి పురాతనమైన శిలలు 450 కోట్ల సంవత్సరాలనాటివి.

బొంబాయి, ఆగస్టు 25 : భారత్‌లో శీతలు విడిగా రాష్ట్రం కావాలనే వాదన ప్రమాదకరమని ఇక్కడ జరిగిన అఖిలభారత సంతి కాంగ్రెసులో తీర్మానం జరిగింది. సంతులు ఎక్కడ ఉన్నా, ఆ ప్రాంతంవారితో కలసిమెలసి ఉండాలని కూడా ఈ తీర్మానంలో సూచించారు.

బిర్లా సంస్థలు

(1 వ పేజీతరువాయి)

లను అవకాశమిస్తున్నప్పుడు మేము ప్రశ్నించే దేముంటుంది ?'' అని అన్నారు.

"సభలో ఒక సభ్యుడు తమ ధర్మాన్ని నెరవేరుస్తున్నప్పుడు, ప్రభుత్వ నిర్వహణ, ఆ సభ్యునికి లుకారం కలిగిస్తుందని తమరు పాయం ఏమిటి ? ఇరకాటంలో పెట్టడం, సభ్యునికి గత్యంతరం ఏమిటి ?'' అని ఆయన ప్రశ్నించారు.

బిర్లా సంస్థల పట్ల పక్షపాతం చూపడం జరగలేదని, మాజీ ఆర్థికమంత్రి నిష్పక్షంగా ప్రకటించారని, కాని బిర్లా సంస్థల పట్ల పక్షపాతం చూపడం జరిగిందని దత్ సంఘం కనుగొన్నదని ఆయన అన్నారు. ఈ సంఘం నివేదిక సభలో సమర్పించబడినపుడు, దానిపై చర్చ జరగాలని, ప్రభుత్వం నిర్ణయం గైకొనాలని సభ్యులు కోరారు.

దత్ సంఘం కొన్ని పరిశీలక నివేదికలు సమర్పించిందని, అందులో కొందరు అధికారులు, మంత్రుల పేర్లు ఉదహరించబడినవని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

శ్రీ ఎ.జి. కులకర్ణి (కాం.) : ఈ నివేదికలను ప్రభుత్వం సభకు ఎందుకు సమర్పించదు ?

అధికారులు బిర్లాలతో లాలూచీపడి, వారికి అనుచితమైన లాభాలు చేశారని సంఘం పేర్కొన్నదని శ్రీ చంద్రశేఖర్ అన్నారు. ఈ వాస్తవాలు పార్లమెంటుకు తెలియకుండా దాచిపెట్టడం జరుగుతున్నదని ఆయన ఆరోపించారు. పార్లమెంటు ప్రస్తుత సమావేశం ముగిసే లోగా ప్రభుత్వం నిర్ణయం చేయదని తమ విశ్వాసమని ఆయన అన్నారు.

శ్రీ మోహన్‌ధారియా (కాం.) మాట్లాడుతూ, ఈ సమస్య విషయంలో ప్రభుత్వం సభను పెడదోవపట్టిస్తున్నదని ఆరోపించారు. బిర్లా సంస్థలకు పక్షపాతం చూపడం జరుగలేదని మాజీ ఆర్థిక మంత్రి చెప్పడం, పక్షపాతం చూపడం జరిగిందని దత్ సంఘం కనుగొన్నదని, ప్రభుత్వం తన ప్రకటనను సవరించుకోవాలని ఆయన అన్నారు.

శ్రీ కులకర్ణి: పెట్రోలియం శాఖామంత్రి కుమ్మక్కయినారని.....

ఈ సమస్యపై చర్చ కొనసాగించడానికి ఈ దశలో శ్రీమతి అల్వా అనుమతి నిరాకరించారు.

దర్యాప్తు సంఘం: ఫక్రుద్దీన్ తిరస్కృతి

దత్ సంఘం వివేదిక విషయాల దృష్ట్యా బిర్లా సంస్థలపై ఆరోపణల దర్యాప్తుకు మరొక సంఘం నియమించడానికి ప్రభుత్వం అంగీకరించాలన్న సభ్యుల కోరికను ఆమోదించడానికి పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్ నిరాకరించారు.

బిర్లా సంస్థలపై శ్రీ చంద్రశేఖర్ తమ వివేది పత్రంలో చేసిన ఆరోపణలపై దత్ సంఘం దర్యాప్తు ఫలితాలను రెండు వర్గాలుగా విభజించవచ్చునని శ్రీ అహమ్మద్ అన్నారు. ఇందులో కొన్ని అంశాల విషయంలో అక్రమాలు జరిగినట్లు "ప్రాథమిక సాక్ష్యం కేసు" ఉన్నదని సంఘం నిర్ణయించింది. ఈ సందర్భంలో అవసరమైన చర్యను ప్రభుత్వం గైకొంటుంది.

మరికొన్ని సందర్భాల విషయంలో, వాటికి సంబంధించిన అన్ని వాస్తవాలు తెలియకపోవడం వల్ల లేదా ఎదిరి పక్షం వాదన తెలియకపోవడం వల్ల సంఘం ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయలేకపోయింది. వీటి విషయమై దర్యాప్తు సంఘం నియమించాలని, మరో వ్యాయ దర్యాప్తు జరపాలా అన్న విషయం పరిశీలించవలసి ఉన్నదని ఆయన అన్నారు.

దత్ సంఘం వివేదిక చాలా పెద్దదిగా ఉన్నదని, ప్రభుత్వం ఈ వరకే కొన్ని నిర్ణయాలు చేసి వాటిని వివిధ సంబంధిత వర్గాలకు తెలియజేసిందని శ్రీ అహమ్మద్ తెలిపారు. వారి అభిప్రాయాలు తెలియగానే ఈ విషయంలో ప్రభుత్వం నిర్ణయం చేస్తుందని ఆయన చెప్పారు.

పారిశ్రామిక లైసెన్సింగ్ విధాన దర్యాప్తు సంఘం కూడా నివేదికను సమర్పించిందని, అందులో కూడా బిర్లా సంస్థల ప్రస్తావన ఉన్నదని ఆయన అన్నారు. పిట్పుంటి పరిశీలన పూర్తి అయిన తర్వాత తదుపరి చర్యలపై నిర్ణయం జరుగుతుందని ఆయన వివరించారు.

దర్యాప్తు సంఘం నియమించాలన్న కోరికను బలపరుస్తూ అనుబంధ ప్రశ్నలు వేసిన వారిలో క్రియులు అర్జున్‌అరోరా, ఎం. పి. భార్గవ, ఎ.పి. జైన్, మోహన్‌ధారియా, భూపేశ్‌గుప్త ఉన్నారు.

శ్రీ రాజనారాయణ ఒక ప్రశ్న వేస్తూ, "కొందరు ఉన్నతాధికారులను దర్యాప్తుసంఘం లక్ష్యంచాలని ప్రభుత్వం కోరుతున్నదా" అని అడిగారు.

ఈ సమస్యపై ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం చేయగలదని, ఈ నిర్ణయం ప్రభుత్వ నిర్ణయంగా ఉంటుందే గాని వ్యక్తిగత నిర్ణయంగా ఉండదని శ్రీ అహమ్మద్ చెప్పారు.

పంచన్‌లామా మరణించాడా ? టిబెటన్ కాందిశీకుల భావం

డెహ్రాడూన్, ఆగస్టు 25 : కొద్ది రోజుల క్రితం అస్వస్థమైన పంచన్‌లామా ఇంకా మాత్రం బ్రతికి ఉండి ఉండకపోవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. నిర్బంధ కార్మికుల శిబిరంలో చిత్రహింసకు చేసి చంపబడి ఇక్కడి టిబెటన్ కాందిశీకులు భావిస్తున్నారు.

పంచన్‌లామా భావి కార్యక్రమాలు ఆయన యోగక్షేమాలు ఎరైలామాకు తప్పకుండా తెలుస్తాయని దలైలామాకు సన్నిహితుడైన ఒక టిబెటన్ నాయకుడు అన్నారు.

రాజకీయ వ్యాఖ్యానం

కాంగ్రెసు భవిష్యత్తు స్వరూపం

రాష్ట్రపతి ఎన్నికలలో పచ్చిన పలితంతో సంప్రదాయసిద్ధంగా వస్తున్న కాంగ్రెసుసంస్థ శవపేటికపై చివరిమేకు దిగగొట్టడం జరిగింది. పాతకాంగ్రెసు నుసిలయిపోయిన బూడిదలో నుంచి కొత్తకాంగ్రెసు ఒకటి బయల్దేరుతుందా? ఉత్సాహం పరవళ్లుతొక్కుతున్న శ్రీమతి గాంధీ అనుయాయులు అప్పుడే కొత్తకాంగ్రెసు దుర్భవించినట్టు మాట్లాడుకుంటున్నారు శ్రీమతి గాంధీ అనుయాయుల సంఖ్య ఇప్పుడు తెండోపతెండాలుగా పెరిగిపోతుందని అనుకుంటున్నారు.

కొత్తకాంగ్రెసు దుర్భవించిన్నట్టు మాట్లాడుకుంటున్నారంటే, శ్రీమతి గాంధీ పోటీచేయడం ప్రారంభించిన ఈ తరుణంలో ఆ అతిశయోక్తిని సమర్థించ వచ్చును. కాంగ్రెసులోని, ఘనుల్లాంటి ఘనులు పోటీ ఎత్తులు పై ఎత్తులు పాత కాంగ్రెసును ఎలా సమాధి చేయాలి అనే విషయాన్ని మాత్రమే నిర్ణయిస్తాయి.

ఈచుమధ్య జరిగిన నాటకంలో, కాంగ్రెసు వాదులు ఆశ, భయాందోళనల సభ్యత పూగిసలాడుతూ నిజాన్ని ముఖముఖి ఎదుర్కోవడం జరిగింది. చేయవలసిన పని చేసి వేశాక—పలువురు కాంగ్రెసు ఎం.పి.లు కాంగ్రెసు అభ్యర్థికి కాకుండా శ్రీ గిరికే తమ ఓట్లు వేశారు— కొంతవిరామం కనబడింది. పార్టీ చీలిపోవడం తథ్యం. ఆ ప్రమాదం కట్టెదురుటకు వచ్చి నిలబడటంలో కాంగ్రెసు వాదులు కాంగ్రెసు చీలిపోవడం గురించి ఆలోచించారు. కొంతమంది అప్పటికీ

శ్రీ నిహాల్ సింగ్

తమ వళ్ళను, చెవులను తామే నమ్మలేక పోయారు. వారు కాంగ్రెసు చరిత్రకున్న గౌరవనీయమైన కాంతిలో నుండి, చకచకా సాగి పోతున్న సంఘటనలను పరిశీలించి చూశారు. అనుకున్నట్టుగానే వారికి జ్ఞానోదయం కలుగకుండా పోయింది.

ఉభయవర్గాలనుండి కైటవడి, తాను మధ్యవర్తిగా ఉంటానని ముందుకు రావడానికి శ్రీ చవాన్‌కు మంచి అదునుచిక్కింది. మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ వసంతరావు పాటిల్ ఢిల్లీకివచ్చి యంగ్‌టర్క్‌ల అనబడే వర్గం ద్వారా శ్రీ చవాన్ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించారు.

అప్పట్లో శాంతి, పార్టీ సమైక్యతఅంటూ కబుర్లు చెప్పడం శ్రీమతిగాంధీకి అభిమతంగానే ఉన్నది. అదలా ఉండగా శ్రీ చవాన్ ఇదంతం చిత్రంగా కనబడింది. యువతరుగ్రుపులలో చీలికలు ఉన్నట్టు ఈఉదంతం బైట పెట్టింది. వీరు విభిన్న తరహాలకు చెందిన కాంగ్రెసు వాదుల వర్గంగా తప్ప అంతకన్న ఎక్కువగా ఎన్నడూ లేరు. తమను తమ అభ్యుదయ భావాలను చాటి చెప్పుకోవడానికి వీరు ఒకటిగా కూడారు.

కాని ఈవర్గం వదులోదులుగా ఉన్నది. వీరిలో కొందరు, ఉదాహరణకు శ్రీ చంద్రశేఖర్, శ్రీ మోహన్ ధారియా ప్రభృతులకంటే శ్రీ చవాన్‌పట్ల భక్తి ప్రపత్తులు ఉన్నవారు. తతిమా వారు శ్రీమతి గాంధీ నాయకత్వ పరిధుల్లో ఉంటూ శ్రీ వసంతరావ్ పాటిల్‌తో మాట్లాడారు.

శ్రీ చవాన్ శాంతిస్థాపనకు ఒకఫార్ములాను ప్రతిపాదించారు. ఇది ముఖ్యంగా ఉభయ పక్షాలు జరిగి పోయిన దానిని క్షమించాలని, మరిచి పోవాలని, పార్టీ క్రమశిక్షణను నిలబెట్టుకోవాల్సిందే కాని పార్టీ శ్రేయస్సుకు భంగం కలిగించే విధంగా కాదు అనేటటువంటి సూచన. ఈ పార్ములా ఫలించే అవకాశం ఎన్నడూలేదు. అయితే దిని ఫలితాలు ఒక సూచన విన వచ్చుతూ వచ్చింది. ప్రధాని పదవికి శ్రీ చవాన్ పోస్టు పార్టీలో తిరిగి సమైక్యతను తెచ్చిపెట్టడానికి అది సంస్థాపరంగా పనిచేయగలదని లాబీ వర్గాల మాట్లాడుకోవడం వినబడింది.

అయితే శ్రీ చవాన్ కృషి పూర్తిగా కొరగానిది కాలేదు. శ్రీ సంజీవరెడ్డి అభ్యర్థిత్వం సమస్యలో అయిన సిండికేటుకు పట్టాభి యిచ్చారు. అంటే సిండికేట్ నాయకులపట్ల తనకు స్నేహభావం ఉన్నట్టు ఆయన సూచించారు. సిండికేటుకు మద్దతుయివ్వాక ఆయన కాంగ్రెసు వర్గాలు రెండిటికిసమాన దూరంలో మధ్యస్థంగా తన స్థానాన్ని నిలిగి నిలబెట్టుకోవాలన్న ఆత్రుతను చూపించారు. ఈ కార్యంలో ఆయన చాలా వరకు కృతకృత్యులైనారు. ఇప్పుడు శ్రీ గిరి నెగ్గడంతో, పాత కాంగ్రెసు, శ్రీమతిగాంధీ కలల కన్న కొత్త కాంగ్రెసు మధ్య ఉన్నచీలికంగా శ్రీ చవాన్ తనను తానుచూపించకోవచ్చును. ఆయన జరిపే కృషి ఇంకా ఈవిధంగా ఉండవచ్చును.

శ్రీ గిరికి కావల్సిన ఓట్లను—పరిగ్గా ఎన్నికావాలో అన్ని ఓట్లను రాబట్టడానికి తనవైపుకు తిప్పుకోవడంలో శ్రీమతిగాంధీ విజయాన్ని సాధించారు. ఇది రాజకీయ పరిగుణపాఠం వచ్చి తక్కువదేమీ కాదు. ఇందులో ఆమె తన వ్యక్తిత్వ కళాకౌశలాన్ని చూపించారు. ఆమె ప్రత్యర్థులు బాగా పెనక బడిపోయారు. ఆమె నివాసగృహం వెలుపల రోజూ కట్టు దిట్టంగా సమావేశాలు జరిగేవి సమావేశాలు పూర్తి అయినాక ఆమె స్థితిపరులను చేసుకోవడం, పార్లమెంటు సభ్యులను పచ్చిక చేసుకోవడం ప్రారంభించారు. ఆమె కాంగ్రెసు పార్లమెంటు సభ్యుల బృందాలను అప్యాయించారు. ఆమెను పరిరంగగా విమర్శిస్తూ వచ్చిన వివర్యులను ఆమె జాగ్రత్తపడి అప్యాయించడం ఎదిరి పెట్టారు. ఈ పార్లమెంటు సభ్యులకు ఆమె కొరుకుకూరుల్లో అగగౌరవంతా ఎలా జరిగింది? అనడంతా చెప్పారు. ప్రధాని పదవిని కాపాడేదిమాత్రం సంఘటనలను తన ఎలా పదుల్చాల్సి ఉన్నదో ఆమె వారికి చెప్పారు. ఈ సమావేశాలను గురించి ఉత్సాహపరుతూ ఆమె అనుయాయులు అనేకం పెట్టి పనిచేశారు. ఆమె రాష్ట్రపతి పోటీలోకు ముందు ఈ సమావేశాలు జరిపివున్నట్లయితే కాంగ్రెసు పార్లమెంటు సభ్యుల ఓట్లలో పెద్దమొత్తం వోట్లను ఆమె శ్రీ గిరివైపుకే తిప్పివేయుగలిగి ఉండేదనివారు అన్నారు.

పార్లమెంటు సభ్యులకు తెల్పిన వివరణలో శ్రీమతిగాంధి తన భవిష్యత్తు పథకాన్ని తిప్పారు. ఆమె ప్రధాని పదవిని నిలబెట్టుకోవాలన్న ఆత్రుతను చూపించారు. ఈ కార్యంలో ఆయన చాలా వరకు కృతకృత్యులైనారు. ఇప్పుడు శ్రీ గిరి నెగ్గడంతో, పాత కాంగ్రెసు, శ్రీమతిగాంధి కలల కన్న కొత్త కాంగ్రెసు మధ్య ఉన్నచీలికంగా శ్రీ చవాన్ తనను తానుచూపించకోవచ్చును. ఆయన జరిపే కృషి ఇంకా ఈవిధంగా ఉండవచ్చును.

శ్రీ గిరికి కావల్సిన ఓట్లను—పరిగ్గా ఎన్నికావాలో అన్ని ఓట్లను రాబట్టడానికి తనవైపుకు తిప్పుకోవడంలో శ్రీమతిగాంధి

బ్యాంకుల జాతీయంలో భయాందోళనకు తావులేదు

స్టేటుబ్యాంకు అధ్యక్షుని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25 : 14 పెద్ద బ్యాంకులను జాతీయం చేయడం వల్ల ప్రభుత్వరంగ పరిశ్రమలు, బ్యాంకింగు సంస్థల పరస్పర సంబంధానికి దారితీస్తుందని, ప్రభుత్వ పెట్టుబడి గుత్తాధిపత్యానికి వీలు కల్పిస్తుందని గల భయాలను స్టేటు బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఆర్.కె. తల్వార్ మొన్న ఉపన్యసించారు.

ప్రభుత్వరంగంలోను ప్రయివేటు రంగంలోను గల పరిశ్రమలకు దీర్ఘకాలిక ఋణాల ఇవ్వడానికి భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకును ప్రత్యేకంగా నెలకొల్పినట్లు ఆయన చెప్పారు. అందువల్ల దీర్ఘకాలిక పెట్టుబడి విషయంలో జాతీయం చేసిన బ్యాంకులు పెద్ద పాత్రను నిర్వహించవన్నారు.

హైదరాబాద్ స్టేటు బ్యాంకు పద్మశ్రీ తల్వార్ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వడానికి గట్టి షరతులను పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు విధించిందని ఆయన అన్నారు. దీని వల్ల చిన్నతరహా పరిశ్రమలు మాత్రమే ఈ ఋణానికి అర్హులు. పెట్టుబడికి సంబంధించిన ఒక నిష్పత్తిలో ఋణ మొత్తం నిర్ణయించబడుతుంది.

నష్టకారు రైతుకు, చిన్న తరహా పరిశ్రమలు పెట్టేవారికి పరపతి ఎక్కువగా సులభంగా అభ్యం కావడానికి పెద్ద బ్యాంకుల జాతీయీకరణ దోహదపడగల్గిన అభిప్రాయాన్ని ఆయన వ్యక్తపరిచారు.

వంటలపై ఋణం విషయంలో స్టేటు బ్యాంకు వారి గల ఒక్క సంవత్సర అనుభవం ప్రోత్సాహకరమైన ఫలితాలనిచ్చినట్టు తెలిపారు.

మన్నిక కలిగి ఉత్పత్తి దాయకములైన రిఫ్రిజిరేటర్లు, రేడియోలు మొదలయినవాటికి పెద్ద పట్టణాలలో ఋణాలు ఇవ్వడాన్ని ప్రోత్సహించడం స్టేటు బ్యాంకు విధానం కాదని శ్రీ తల్వార్ చెప్పారు. అయితే పరలక్ష్య అంతకు తగ్గిన జనాభా గల చిన్న పట్టణాల విషయంలో కొంత మినహాయింపు ఉంటుంది. అలాంటి ఋణాలు వినియోగదారుల వస్తువుల గిరాకీని పెంచుతుంది. ప్రత్యేకంగా ఇతర రంగాలకు తగినంత నిధులు లభ్యంకావు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మిగిలిన 14 బ్యాంకులలోను పోటీ చేయవలసి ఉంటుందని ఆది మరింత సమర్థవంతమైన పనిచేసేటట్టు పద్దతుల కోసం ఉంటుందన్న అభిప్రాయాన్ని శ్రీ తల్వార్ వ్యక్తపరిచారు.

జాతీయం చేసిన బ్యాంకుల మధ్య పద్దతులు పోటీ ఉండదన్నారు. హైదరాబాద్ స్టేటు బ్యాంకు జనరల్ మేనేజర్ శ్రీ పి. లింగాపతిరావుకూడా పత్రికా విలేకరుల గోష్ఠికి హాజరయినారు.

లఘు పరిశ్రమలకు, వ్యవసాయానికి సంబంధించిన ఋణాల విషయంలో గల అనుభవానికి సంబంధించి బదులు చెబుతూ జూన్ 30 తో పూర్తి అయిన సంవత్సరంలో హైదరాబాద్ స్టేటు బ్యాంకు స్థానిక కార్యాలయాలు లఘుపరిశ్రమల రంగానికి 24 కోట్లు పరపతి ఇచ్చాయి. వ్యవసాయరంగానికి కేటాయించిన అయిదు కోట్లులోను రైతులు సగం తీసుకున్నారన్నారు.

శ్రీ తల్వార్ ఇక్కడనుంచి బయలుదేరి వెళ్లారు.

——:o:——

మంత్రుల పర్యటన

మంత్రి శ్రీ భగవంతరావు

వేటేత, సహకార స్వకారీలమంత్రి శ్రీ ఎ. భగవంతరావు 24 వ తేదీన విమానంలో గన్నవరం వెళ్లారు. అక్కడనుంచి బస్సులో వెడతారు. మరురోజు బస్సులో జూనియర్ కళాశాలకు శంకుస్థాపన చేస్తారు. రాజమండ్రి సహకార స్పిన్నింగ్ మిల్లును సందర్శిస్తారు 26 వ తేదీన పిఠాపురం జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. మరురోజు సహకార కొబ్బరి సహకార స్టోర్స్ సొసైటీ సందర్శిస్తారు. 28 వ తేదీన భీమవరం, విజయవాడలను సందర్శించి విశాఖపట్నం వెడతారు. విశాఖపట్నంనుంచి విమానంలో ఇక్కడకు వస్తారు.

మంత్రి శ్రీ సూర్యనారాయణరాజు

ఆటవీశాఖ మంత్రి శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు ఆగస్టు 24 తంగేడు వెళ్లారు. మరురోజు కోటారుట్లు పంచాయితీ సమితి ఏర్పాటు చేసిన స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. 26 వ తేదీన పిఠాపురం కళాశాల ఉత్సవానికి హాజరవుతారు. అక్కడనుంచి ధర్మవరం వెడతారు. మరురోజు తంగేడుకు వస్తారు.

మంత్రి శ్రీ అప్పలనాయుడు

మత్స్యపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ ఎస్. ఆర్. ఎస్. అప్పలనాయుడు 24 వ తేదీన రామచంద్రపురం వెళ్లారు. మరురోజు శ్రీ రంగపట్నం సందర్శిస్తారు.

కాకినాడ మత్స్య క్షేత్రాన్ని సందర్శిస్తారు. 26 వతేదీన పిఠాపురం జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. 27 వ తేదీన విశాఖపట్నం, సందుర్తి లను వెడతారు. 28వ విశాఖ రేవును సందర్శిస్తారు. 29 వ తేదీన విశాఖపట్నం, 30 వ తేదీన సందుర్తి, 31 వ తేదీన విమానంలో విశాఖపట్నంనుంచి హైదరాబాద్ వస్తారు.

బిర్లా సాంస్కృతిక కేంద్రం

రెవిన్యూమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25 : కాలుష్యపూడ పద్దా ఒక మందిరం, లైబ్రరీయం, గ్రంథాలయంలతోపాటు ఒక సాంస్కృతిక కేంద్రాన్ని నెలకొల్పాలని బిర్లా సోదరులు హిందూస్థాన్ ధరసంస్థవారు చిత్తశుద్ధితో ఉన్నారని రెవిన్యూమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు శాసనసభలో చెప్పారు. భూమిసంబంధమైన అధినియమాలు, సంస్థవారు సమర్పించిన పథకాలు వాటి ఏర్పాటుకు కారణమయినట్లు ఆయన అన్నారు.

రిట్జ్ హోటలుకు ఎదురుగాగల కాలుష్యపూడ కొండపై 13 ఎకరాల స్థలాన్ని హిందుస్థాన్ ధరసంస్థవారికి 1965 జనవరి 27 న యివ్వడం జరిగింది సాంస్కృతిక కేంద్రంగా నిర్మించేందుకే ఇలా చేశారని శ్రీ మహానందకు సమాధానం చెప్పారు రెవిన్యూమంత్రి అన్నారు.

సంస్థకు ప్రభుత్వానికి మధ్య ఒప్పందం కుదిరిందని, దానిని సభవారిముందుంచడం జరిగిందని మంత్రి చెప్పారు.

తాత్కాలికపు రోడ్డును, సామాగ్రి తీసుకుపోవడానికి కొండపైకి పెట్టిన సంస్థ కట్టించిందన్నారు. నిర్మాణానికి ముందిరానికి సంబంధించిన ప్లానుల ఆమోదం ప్రభుత్వం నుంచి వారు కోరారు.

ఉత్తరాది శిల్పసంప్రదాయ సంబంధించిన సమూనాలను, సంస్థవారు రూపొందించారని అనుబంధ ప్రశ్నలకు మంత్రి చెప్పారు. దక్షిణాది సాంప్రదాయానికి సంబంధించినదిగా ఉండాలని రాష్ట్రప్రభుత్వ అధికారులు భావిస్తున్నారన్నారు. ఈ అంశం పరిశీలనలో ఉంది. సంస్థవారిచ్చిన 13 ఎకరాలలోను కొంత తమదని కొందరు ప్రయివేటు వ్యక్తులు పేర్కొంటున్నా రన్నారు. 13 ఎకరాలలో మూడు నాలుగు ఎకరాలు వివాదగ్రస్తం కానివి. మిగతాదానికి పేపీలు ఉన్నాయి. వాటిని పరిశీలిస్తున్నారు.

ఒక ప్రత్యేక మతానికి సంబంధించిన దేవాలయానికి నిర్మించడంలో ప్రభుత్వం జోక్యం కలుగజేసుకో దన్నారు. కొంతమంది ప్రజలకు వేలు చేకూర్చేదయినా ప్రజలకు మంచి చేస్తామంటే వారికి తోడ్పడడానికి ప్రభుత్వం వెనుకాడ దన్నారు.

నిరోధించమను సాంస్కృతిక కేంద్రం అని మతాలవారికి ప్రవేశాన్ని కలుగజేస్తుందో లేదో తాను చెప్పజాలమన్నారు. అన్ని మతాలవారికి సౌకర్యాలు ఏర్పాటు చేస్తారని తాను భావిస్తున్నా మన్నారు.

ఆలయానికి భూమిసంబంధమైనహక్కులు, నిర్మాణం సమూనాల పరిశీలన కారణమని శ్రీ మహానందకు సమాధానం చెప్పుతూ మంత్రి అన్నారు.

సంస్థలో ఉన్నవారెవరని శ్రీ జి. శివయ్య అడిగారు.

కాలాపహాడ్‌వద్ద సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు చేయాలని బిర్లా సోదరులు డబ్బు కేటాయిస్తున్న సంస్థవారు చిత్తశుద్ధిలో ఉన్నారని మంత్రి చెప్పారు.

తాత్కాలిక ఉపాధ్యాయుల సమస్య

శాసనసభ్యుల ప్రశ్నల పరంపర

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25 : జిల్లాపరిషత్ స్థాయిలో ఉపాధ్యాయుల విషయమికం విషయంలో జరుగుతున్న అవకతవకలపైన ఉన్నశాసనసభలో అన్నిపక్షాల సభ్యులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ, యీ విషయంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ టి. సి. రాజన్ ప్రస్తుతం జిల్లాపరిషత్తులో ఉపాధ్యాయులను నియమించడానికి అన్న ఎన్నిక సంఘాలు ప్రభుత్వం రద్దు చేస్తున్నదా అని అడిగినప్పుడు యీ ప్రస్తావన వచ్చింది.

సభ్యుల ఉపప్రశ్నల అనంతరం సభపతి శ్రీ టి. వి. సుబ్బారెడ్డి జోక్యం చేసుకుని ప్రభుత్వం యీ విషయంలో ప్రస్తుత రీతి సమావేశాలు పూర్తిఅయేలోగా ఒక నిర్ణయాన్ని ప్రకటించాలని సూచించారు.

ఈ ఎన్నిక సంఘాలు రద్దుచేసే ప్రశ్న లేదని పంచాయతీరాజ్ మంత్రి శ్రీ లోకా రామస్వామి చెప్పారు.

అనేకమంది ప్రతిపక్ష సభ్యులు జిల్లా పరిషత్‌లలో ఉపాధ్యాయులను సంవత్సరాల తరబడి తాత్కాలిక ప్రాతిపదికపై నియమిస్తున్నారని, జిల్లాపరిషత్‌లు అధ్యక్షులు యితర పెలుకుబడిగల స్థానిక నాయకులకు సంబంధించినవారు ఎవరయినా వచ్చినప్పుడు యీ తాత్కాలిక ఉపాధ్యాయులను తొలగించి వారిని నియమించుకోవడం జరుగుతున్నదని ఫిర్యాదు చేశారు. ఈఆరోపణను కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య బలపరుస్తూ యీ ఆశ్రితపక్షపాతాన్ని ఆరికట్టాలంటే ప్రస్తుత విధానం మారాలని అన్నారు. ఏదో కొంత గడువు నిర్ణయించి ఆ గడువు దాటిన తరువాత ఉపాధ్యాయుల పదవులు శాశ్వతం చేయాలని సభ్యులు కోరారు.

సభ్యులు చేసిన ఆరోపణలు వాస్తవ విరుద్ధమైనవని మంత్రి శ్రీ రామస్వామి అన్నారు. నిబంధనల ప్రకారం ఏ ఉపాధ్యాయుడు కూడా తాత్కాలిక ఉద్యోగిగా ఆరునెలకు మించి ఉండడానికి వీలులేదని ఆయన అన్నారు.

సభపతి శ్రీ టి. వి. సుబ్బారెడ్డి జోక్యం చేసుకుంటూ, యీ సమస్య ప్రతిసమావేశంలోను ఎదురవుతున్నదని మంత్రి యీ విషయాన్ని గురించి గట్టిగా ఆలోచించి ఒక నిర్ణయం ప్రకటించడం అవసరమని అన్నారు.

ఆరునెలలకు మించి తాత్కాలిక పదవిలోనే ఉపాధ్యాయుడు ఉంటే అందుకు టి. డి. ఓ. బాధ్యుడు కాగలడని, అటువంటి సందర్భాలు ఉంటే విచారించి యికముందు జరుగకుండా సానుభూతితో చూడమని ఆదేశిస్తున్నామని మంత్రి అన్నారు.

ఈ సమాధానంతో మరింత నిరుత్సాహపడిన సభ్యులు మళ్ళీ లేచి ప్రశ్నలు వేస్తుండగా ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయంచేసి, మంత్రి దానిని యీ సమావేశంలో సభలో ప్రకటించాలని సభపతి కోరారు.

నల్గొండ జిల్లా అభివృద్ధికి పంచవర్ష ప్రణాళిక తయారీ

పరిషత్ సమావేశంలో మంత్రి వాసుదేవరావు సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నల్గొండ, ఆగస్టు 25 : ప్రతి శాఖలు జిల్లాస్థాయిలో సమన్వయాలను రూపొందించాలని దీర్ఘస్థాయిలో సమగ్రమైన కృషి జరిగితే నల్గొండ అభివృద్ధిని సాధించగలమని సమాచార, ప్రజాసంబంధాల శాఖామంత్రి శ్రీ ఎ. వాసుదేవరావు మొన్న జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

మధ్యే అయిదేండ్లకు జిల్లా అభివృద్ధికి ప్రణాళికలను రచించుకోవాలని ఆయన సూచించారు.

ఎస్.జి.పి. ల పథకం బాధితులను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వారి పూర్తి సహకారం తమకు అవసరమని ఆయన చెప్పారు.

ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలు, కార్యక్రమాల విషయంలో గల అపోహలను సవరించి, ప్రజలకు ఎప్పటికప్పుడు అధికారులను ఆదుకోవాలని కోరారు.

తంగుడు జాతిని సమీక్షించి దేశ కృషి స్థితి మీద జిల్లా, తాలూకా, గ్రామం ఆధారంగా అధ్యయనం ఉన్నదన్నారు. తెలుగు ప్రజలు ఇప్పటికి ఎంతో సహనానికి గురి అయినారని, సమగ్ర రాష్ట్రంలోనే తెలంగాణా అభివృద్ధి సక్రమంగా జరుగగలదని ఆయన చెప్పారు.

సమావేశానికి జిల్లాపరిషత్ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ ఉప్పల రంగారెడ్డి అధ్యక్షత వహించారు. పరిషత్ సభ్యులయిన శ్రీ పి. పురుషోత్తమరెడ్డి, శ్రీ ఎ. వాసుదేవరావు మంత్రులయినందుకు పరిషత్ అభినందిస్తూ తీర్మానించింది. పాఠశాలలు, కళాశాలలు సక్రమంగా పనిచేయడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించవలసిందిగా విద్యా సంస్థలను పెద్దలను కోరుతూ పరిషత్ ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా చేసింది. జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని జిల్లాలోని మూడు మునిసిపాలిటీల అభివృద్ధికి 10 లక్షల రూపాయలను కేటాయించాలని రామన్నపేటలో 25 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఒక లక్ష రూపాయలను నందికొండ చేయాలని మరికొన్ని తీర్మానాలలో ప్రభుత్వాన్ని కోరారు.

నల్లగొండ జిల్లాలో రైల్వే లైను పథకం

జిల్లా కలెక్టరుతో రైల్వే ఇంజనీర్ల చర్చ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి

నల్లగొండ, ఆగస్టు 25 : నల్లగొండ జిల్లాలో తలపెట్టిన రైల్వే లైను నిర్మాణ పథకం గురించి జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. గ్రేర్‌తో దక్షిణ మధ్యరైల్వే సర్వేవిభాగానికిచెందిన చీఫ్ ఇంజనీరు శ్రీ పి. వి. రామారావు, డివిజనల్ ఇంజనీర్ శ్రీ సి. ఎస్. రెడ్డి ఇటీవల చర్చలు జరిపారు

సర్వేకు సంబంధించిన కొంత కార్యక్రమం ఇదివరకే ముగిసిందని, చీఫ్ ఇంజనీర్ తన నివేదికను రైల్వే బోర్డుకు త్వరలో సమర్పించనున్నారని వీరు జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు.

నడికోడ నుంచి వాడపల్లి, మిర్యాలగూడ, తిప్పర్తి, నల్లగొండ, నార్కెట్‌పల్లి, చిత్యాల, రామన్నపేట, భువనగిరి మీదుగా పికిందరాబాద్ వరకు రైల్వే లైను నిర్మించడానికి సర్వే జరగింది.

రైల్వే లైను పోయే ప్రాంతంలో పారిశ్రామిక, వ్యవసాయరంగాల అభివృద్ధికి గల అవకాశాలను గురించి కూడా చీఫ్ ఇంజనీర్ వివరంగా చర్చించారు.

నిర్మించే లైనులో హుజూర్‌నగర్, కోదాడలను కూడా చేర్చాలని జిల్లా కలెక్టరు కోరారు.

వాడపల్లి వద్ద సిమెంటు ఫ్యాక్టరీ నెలకొల్పడానికి అవకాశాలు కలవని ఈ చర్చలలో పాల్గొన్నపరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరక్టర్ సూచించారు.

ఉద్యోగుల జీతం డి. ఎ. ల విలీనం

పరిశీలనలో లేదని మంత్రి స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25 : ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం ఉన్న కరువుభత్యాన్ని వారి జీతంతో కలిపే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

శ్రీ ఎ. మాధవరావు (మధిర) వేసిన ప్రశ్నకు (ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి సమాధానం చెబుతూ ఆర్థిక పరిస్థితి బాగుపడితే ఈ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించగలదని తెలియజేశారు.

రాజమండ్రిలో రేడియోపరిశ్రమ ఉత్పత్తి సంఘం

రాజమండ్రి, ఆగస్టు 25 : 1934 సం. లంగం నుంచి 35 సంవత్సరాలుగా ఎడిసన్ ఇన్సులేటింగ్ వర్క్స్ (ప్రతి ఏడాదీ ఉత్పత్తి నిర్వహిస్తూనే ఉన్నారు) కార్మికుల సహకార పారిశ్రామిక సంఘం (సహకార సంఘం) అధ్యక్షుడు, శ్రీ పీఎస్ సూర్యారావు కార్యదర్శిగా ఒక నిర్వహణ కమిటీ ఏర్పడింది. సభ్యులు 12 అక్టోబరునుంచి 26 అక్టోబరు వరకూ సభ్యులూ పూజలూ చేయడంద్వారా ప్రత్యేక పారిశ్రామిక ప్రదర్శన నిర్వహిస్తారు. సభ్యులు సమావేశాలు జరుపుతారు. (స్వ.వి.)

తెలంగాణా అందోళనకు విదేశ సహాయం

ఉపముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 24 : తెలంగాణా ఉద్యమానికి కొన్ని విదేశాలు ద్రవ్యసహాయం చేస్తున్నాయని ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు పేర్కొన్నారు.

ప్రజల శాంతియుత కార్యకలాపాలను అంచనాకరిచేరాని ప్రజాస్వామ్యంలో ఏ ప్రభుత్వం సహించదని శ్రీ నరసింగరావు స్పష్టం చేశారు.

తెలంగాణా ప్రాంతంలో మామూలు పరిస్థితి నెలకొల్పడంలో తోడ్పడవలసిందిగా న్యాయాధికారులకు, పారిశ్రామికవేత్తలకు ఉపముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక సందర్శి సమాజ్ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రజలకు వారి ఆస్తులకు ప్రభుత్వం తగినంత రక్షణ కల్పించడానికి సిద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు. పరిస్థితిని ధైర్యంగా ఎదుర్కోవలసిందిగా కోరారు. సాధారణ రక్షణ కల్పించలేక మామూలు పరిస్థితిని పునరుద్ధరించలేకపోతే అధికారంలో ఉండడానికి వారికు హక్కులేదు అని ఆయన అన్నారు.

కొంతమంది నాయకులు పేర్కొంటున్నట్టుగా శాంతిభద్రతలు భగ్నం కావలసినప్పుడు వల్ల రాష్ట్రపతిపాలనకు తావులేదని అన్నారు.

రాష్ట్రంలో మూడింట రెండు వంతుల ప్రాంతంలో అందోళన లేదని, మిగిలినదానిలో కేవలం ఒక వంతులో మాత్రమే ఆందోళన సాగుతుందని అన్నారు.

రాజేశ్వర, అగస్టు 25 : స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇక్కడ జరుగుతున్న ఆటలపోటీలు ప్రముఖ పెంబిర్రోగ్ యువకులు ఆయిన శ్రీ యస్. సత్యనారాయణ వారికు సుమారు 26 సంవత్సరాలుగా రోటరీ క్లబ్ సభ్యులుగా వుండి ఇటీవలే ఆదు రోటరీ సభ్యత్వమునకు రాజీనామా చేశారు. స్థానిక రోటరీ క్లబ్ 1943 లో స్థాపించిన వారిలో శ్రీ నాయుకు ఒకరు.

టాంబేవద్ద కండెన్సు తైలాల కర్మాగారం

ప్రయోగాత్మకంగా వచ్చే నెలలో ఉత్పత్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25 : చెరసిగం ఆయిల్స్ ఎస్టేట్ కంపెనీ, భారత ప్రభుత్వం ట్రాంబే సమీపంలోని 18 కోట్లుపెట్టుబడితో సమిష్టిగా నిర్మిస్తున్న కండెన్సు తైలాల కర్మాగారం సెప్టెంబరు నెలాఖరుకల్లా ప్రయోగాత్మకంగా ఉత్పత్తి ప్రారంభించగలమని కంపెనీ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎ. బి. దేవ్ మొన్న ఇక్కడ అన్నారు.

ఆస్బెస్టాస్ లోపల్ట్ మొదలైన పర్వాలు రాయలసీమలో ఇందన తైలాల కర్మాగారంలో సంవత్సరానికి 1,64,000 లక్షల నిడుపులు ఉత్పత్తి అవుతాయని శ్రీ దేవ్ సర్వసభ్యుడిగా పేర్కొన్నారు. ఇక్కడ ఉత్పత్తి అయిన పదార్థాలు ఎగుమతి చేస్తారు. పరిశ్రమ పెట్టుబడికి సంబంధించి ఇప్పటికే 1 కోటి రూపాయలు ఖర్చు అయినదని ఆయన అన్నారు. ఇక్కడ ఉత్పత్తి అయిన పదార్థాలు ఎగుమతి చేయడం ద్వారా ఆదాయం సమకూరుతుందని ఆయన అన్నారు.

ఉద్యోగుల జీతం

పరిశీలనలో లేదని మంత్రి స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25 : ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం ఉన్న కరువుభత్యాన్ని వారి జీతంతో కలిపే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

శ్రీ ఎ. మాధవరావు (మధిర) వేసిన ప్రశ్నకు (ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి సమాధానం చెబుతూ ఆర్థిక పరిస్థితి బాగుపడితే ఈ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించగలదని తెలియజేశారు.

రాజమండ్రిలో రేడియోపరిశ్రమ ఉత్పత్తి సంఘం

రాజమండ్రి, ఆగస్టు 25 : 1934 సం. లంగం నుంచి 35 సంవత్సరాలుగా ఎడిసన్ ఇన్సులేటింగ్ వర్క్స్ (ప్రతి ఏడాదీ ఉత్పత్తి నిర్వహిస్తూనే ఉన్నారు) కార్మికుల సహకార పారిశ్రామిక సంఘం (సహకార సంఘం) అధ్యక్షుడు, శ్రీ పీఎస్ సూర్యారావు కార్యదర్శిగా ఒక నిర్వహణ కమిటీ ఏర్పడింది. సభ్యులు 12 అక్టోబరునుంచి 26 అక్టోబరు వరకూ సభ్యులూ పూజలూ చేయడంద్వారా ప్రత్యేక పారిశ్రామిక ప్రదర్శన నిర్వహిస్తారు. సభ్యులు సమావేశాలు జరుపుతారు. (స్వ.వి.)

సర్వోత్తమ జిల్లా అభివృద్ధికి పంచవర్ష ప్రణాళిక తయారీ

పరిషత్ సమావేశంలో మంత్రి వాసుదేవరావు సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నల్గొండ, ఆగస్టు 25 : ప్రతి శాఖలు జిల్లాస్థాయిలో సమన్వయాలను రూపొందించాలని దీర్ఘస్థాయిలో సమగ్రమైన కృషి జరిగితే నల్గొండ అభివృద్ధిని సాధించగలమని సమాచార, ప్రజాసంబంధాల శాఖామంత్రి శ్రీ ఎ. వాసుదేవరావు మొన్న జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

మధ్యే అయిదేండ్లకు జిల్లా అభివృద్ధికి ప్రణాళికలను రచించుకోవాలని ఆయన సూచించారు.

ఎస్.జి.పి. ల పథకం బాధితులను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వారి పూర్తి సహకారం తమకు అవసరమని ఆయన చెప్పారు.

ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలు, కార్యక్రమాల విషయంలో గల అపోహలను సవరించి, ప్రజలకు ఎప్పటికప్పుడు అధికారులను ఆదుకోవాలని కోరారు.

తంగుడు జాతిని సమీక్షించి దేశ కృషి స్థితి మీద జిల్లా, తాలూకా, గ్రామం ఆధారంగా అధ్యయనం ఉన్నదన్నారు. తెలుగు ప్రజలు ఇప్పటికి ఎంతో సహనానికి గురి అయినారని, సమగ్ర రాష్ట్రంలోనే తెలంగాణా అభివృద్ధి సక్రమంగా జరుగగలదని ఆయన చెప్పారు.

సమావేశానికి జిల్లాపరిషత్ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ ఉప్పల రంగారెడ్డి అధ్యక్షత వహించారు. పరిషత్ సభ్యులయిన శ్రీ పి. పురుషోత్తమరెడ్డి, శ్రీ ఎ. వాసుదేవరావు మంత్రులయినందుకు పరిషత్ అభినందిస్తూ తీర్మానించింది. పాఠశాలలు, కళాశాలలు సక్రమంగా పనిచేయడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించవలసిందిగా విద్యా సంస్థలను పెద్దలను కోరుతూ పరిషత్ ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా చేసింది. జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని జిల్లాలోని మూడు మునిసిపాలిటీల అభివృద్ధికి 10 లక్షల రూపాయలను కేటాయించాలని రామన్నపేటలో 25 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఒక లక్ష రూపాయలను నందికొండ చేయాలని మరికొన్ని తీర్మానాలలో ప్రభుత్వాన్ని కోరారు.

వోథిరామ్‌జీ మఠం అధిపతిపై అసెంబ్లీ విమర్శలు

హైదరాబాద్, ఆగస్టు 25 : తిరుపతిలో ఉన్న శ్రీ వోథిరామ్‌జీ మఠం వ్యవహారాలలో అనేకమైన అవకతవకలు జరుగుతున్నాయని ప్రభుత్వం ఈ మఠాధిపతి విషయంలో కఠినంగా వ్యవహరించాలని మొన్న శాసనసభలో సభ్యులు చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో దేవాదాయ మంత్రి శ్రీ రుద్రరాజ రామలింగరాజు శ్రీ జి. శివయ్య, శ్రీ ఎ. కళ్యారెడ్డి వేసిన ప్రశ్నలకు జవాబులు ఇస్తూ ఈ మఠాధిపతి దివ్య దర్శన్ రాంజీకి సంబంధించిన విషయాలలో అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ విషయంలో ఇప్పటికే ఇన్‌స్పెక్టర్ అవసరమని అన్నారు.

ఎండోమెంట్ కమిషనర్ ఈ కేసులో విచారణ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

ఈ మఠంలో కూడా, కేసు, గానా బజానా కార్యక్రమాలు జరుగుతున్నాయి అని శ్రీ శివయ్య అన్నారు.

సత్తెపల్లిలో జూనియర్ కాలేజి

హైదరాబాద్, ఆగస్టు 25: గుంటూరు జిల్లా సత్తెనపల్లి పట్టణంలో వున్న బిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలను జూనియర్ కళాశాలగా మార్చుచేస్తూ, ప్రభుత్వం నేడు ఉత్తరువులు జారీచేసింది.

ఈ పాఠశాలను జూనియర్ కళాశాలగా మార్చుచేయవలసిన అవశ్యకతను గురించి శాసనసభ్యులు శ్రీ నాదెళ్ల విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావును కలుసుకొని చేసిన విజ్ఞప్తి ఫలితంగా ప్రభుత్వం ఈ నిర్ణయం చేసింది.

శ్రీ గోపాలకృష్ణయ్య నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, సత్తెనపల్లిలో జూనియర్ కళాశాల వారం రోజులలో ప్రారంభం అవుతుందని తెలియజేశారు.

తెలంగాణా ప్రజాభిప్రాయం

శాసనమండలిలో చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25 : తెలంగాణాలో గత ఎనిమిది మాసాలుగా ప్రజల సమస్యలను పరిష్కరించడంలోను, శాంతిభద్రతలను కాపాడడంలోను విఫలం అయిన రాష్ట్ర ప్రభుత్వం పదవినుంచి దిగిపోవాలని, రాష్ట్రపతిపాలన వెంటనే విధింపబడాలని ఇవాళ శాసనమండలిలో ఉపాధ్యాయుల ప్రతినిధి శ్రీ వి. పి. రామారావు వాదించారు.

శాసనసభను రద్దుచేసి మధ్యంతర ఎన్నికలు జరుపడం అవసరమని, అందువల్ల ప్రజాభిప్రాయం ఏమిటో తేలుతుందని శ్రీ రామారావు గవర్నర్ పరిపాలనపై చర్చలో పాల్గొంటూ అన్నారు.

ఎనిమిది మాసాలుగా ఉద్యమం సాగుతుండగా ఇంతవరకు ఒక్క పరిష్కార చర్యనైనా చిత్తశుద్ధితో ప్రభుత్వం చేపట్టకపోవడం అత్యంత విచారకరమైన విషయమని ఆయన చెప్పారు. పరిష్కారక్షేత్రం లేకపోగా, అహింసక ప్రజాఉద్యమాన్ని పోలీస్ దమననీతి అత్యంత నష్టపరుస్తుందని శ్రీ రామారావు ఆవేశంతో చెప్పారు. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నిలుపలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు.

విద్యార్థులను గురించి ప్రస్తావిస్తూ, వారి వెంటనే పాఠశాలలకు, కళాశాలలకు పోలేరు కనుకనే అనుకూలమైన వాతావరణం ఏర్పడడానికి అవసరమైన పాఠశాలలు ఏర్పాటు చేయాలని, అనేక గ్రామాలలో పాఠశాలలను ఇంకా అంటుకొనివారినిగానే చూడడం జరుగుతోందని శ్రీ అప్పిరెడ్డి జోగేష్ (కాం) విస్పష్టపరచగల్గిన కొన్నిసూచనలు చెప్పారు.

తెలంగాణాకు జరిగిన అన్యాయానికి తెలంగాణా మంత్రులే కారణమని, శాంతిభద్రతలను కాపాడడంలో విఫలమైన ప్రభుత్వం అధికారంనుంచి తొలగాలని శ్రీ షేడా వెంకట నారాయణ అన్నారు.

శ్రీ అప్పల నాయుడు (కాం) శ్రీకాకుళం జిల్లాలో నక్సలైట్లు జరుపుతున్న దీరతక కృత్యాలను వివరిస్తూ, పోలీసులు మరింత దృఢ

క్రీడారంగం:

మద్రాస్, హైదరాబాద్ క్రికెట్ పోటీ డ్రా

మద్రాసు, ఆగస్టు 25: మద్రాసు, హైదరాబాదుల మధ్య ఇక్కడ జరిగిన రంజీట్రోఫీ క్రికెట్ పోటీ నిన్న డ్రాతో ముగిసింది. ఫలితాన్ని నిర్ణయించడం మూలంగా నిన్న లంచ్‌కు ముందే ఆటనాగడానికి వీలు లేకపోయింది.

మద్రాసుజట్టు నిన్న ఉదయం తన రెండవ ఇన్నింగ్స్‌లో ఏడువికెట్లకు 152 పరుగులతో డిక్లేర్ చేసింది. ఆ తర్వాత హైదరాబాద్ రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి 5 వికెట్లకు 186 పరుగులు సాధించింది.

మద్రాసు మొదటి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు, హైదరాబాద్ 95 పరుగులు చేశాయి. హైదరాబాద్ రెండవ ఇన్నింగ్స్‌లో ఆదిత్‌ఆరి 16, జయంతిలాల్ 5, అజ్జూద్ ఆలీఖాన్ 42, హాయ్ 44, సబావుద్దీ 40, ఎం. వి. జోగ్ 4, నాగేష్ 18 పరుగులు చేశారు. ఆదనంగా 14 పరుగులు లభించాయి. మద్రాసుకు అయిదు, హైదరాబాద్‌కు 3పాయింట్లు వచ్చాయి.

బందరులో అథెలిటిక్ శిక్షణ శిబిరం

బందరు, ఆగస్టు 25: మొన్న 21 నుంచి ఇక్కడ పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో అథెలిటిక్ శిక్షణ శిబిరం ప్రారంభమయింది.

కృష్ణాజిల్లాలోని యువ క్రీడాకారులకు శాస్త్రీయ పద్ధతులలో శిక్షణ నివ్వడానికి శ్రీ వి. సూర్యనారాయణను ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి నియమించింది. ఈ శిబిరం సందర్భంగా ఆగస్టు 27 వ తేదీన బందరులోను, సెప్టెంబర్ 9 న విజయవాడలోను, ఆటల పోటీలు జరుగుతాయి. వివరములకు జిల్లా విద్యాశాఖాధికారి, బందరుకు వ్రాయాలి.

* * *

కృష్ణాజిల్లా మెయిల్ లిఫ్టర్స్ సంఘం నాల్గవ సర్వసభ్య సమావేశం 31—8—69న విజయవాడలోని సంఘం కార్యాలయం భవనంలో జరుగనున్నది.

—:o:—

ఆంధ్ర ఎం. ఎ., ఎం. కాం. ఫలితాలు

వాల్తేరు, ఆగస్టు 25: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం జూన్ మాసంలో నిర్వహించిన ఎం. ఎ., ఎం. కాం. పరీక్షలలో దిగువ అభ్యర్థుల ఎన్నికయ్యారు:

ఎం. ఎ. డిగ్రీపరీక్ష

బ్రాంచి-6 పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రీవియస్

547 48 49 50 51 52 53 54 55 56 57 59 61 62 63 66 68 69 71 71—ఎ 72 72—ఎ 73 74 75 76 77

సోషియాలజీ ఫైనల్

మొదటి తరగతి : 1320 మాత్రమే

రెండవ తరగతి : 1800 01 04 05 07 12

మూడవ తరగతి : 1799 806 08 10 11 13 14 15 16 17 18

బ్రాంచి-7 ఎకనామిక్స్ ఫైనల్

మొదటి తరగతి : 1301 19

రెండవ తరగతి : 212 14 15 16 17 18 19 22 22—ఎ 25 27 28

1294 95 99 300 03 04 06 10 11 12 13 15 16 17 18 22 33 38 43 45 46 58 59 65 68 79 87

మూడవ తరగతి : 211 24

1293 98 308 14 25 31 32 34 35 36 39 44 48 50 52 70 75

గుర్తించింది నెంబర్లుగలఅభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

213 20 21 23 26 29

1296 97 302 05 07 21 24 28 40 47 49 51 54 55 56 57 62 63 72 73 77 78 83 88

బ్రాంచి—7 ఎకనామిక్స్ ఫైనలో స్టాటిస్టిక్స్ పరీక్షకు హాజరైన అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

ఎం. కాం డిగ్రీపరీక్ష ఫైనల్

మొదటి తరగతి : 278

రెండవ తరగతి : 273 75 76 7 82 84 87 88 89 90 92 93 94 95 96

1938 41 43 47 48 49 50 51 52 55 56 60 63 65 67 69 70 71 72 79 82 86 88 89 90 91 96

2002 06 08 09 10 11 13 15 16

మూడవ తరగతి : 271 74 83 85 91

1953 54 64 68 74 75 76 77 78 80 81 84 92 93 94 95 97

2000 04

ఈ క్రింది అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

270 72 77 81 1936 37 39 40 42 44 45 46 57 58 59 61 62 66 73 83 85 87

2005 18

బి. ఫారం డిగ్రీపరీక్ష పార్టు-I మొదటిసంవత్సరం (నూతన నిబంధనలు)

పూర్తి పరీక్షలో కృతార్థులు : 713 18 21 22 23 24 26 27 31 36 37 39 40

ఇంగ్లీషులో కృతార్థులు : 712 15 17 19 25 28 29 32 33 35 41

గణితం—i లో కృతార్థులు : 712 14 15 17 20 25 29 30 33 35 41

ఫిజిక్స్—i లో కృతార్థులు : 714 15 16 19 25 30 32 33 35

జనరల్ కెమిస్ట్రీలో కృతార్థులు : 712 14 19 20 25 28 29 30 32 41

బాటనీలో కృతార్థులు : 712 14 15 16 19 28 29 30 32 33

జాలజీలో కృతార్థులు : 712 14 15 19 20 25 28 29 32 33 41

వర్క్‌షాప్ ప్రాక్టీస్‌లో కృతార్థులు 712 14 15 16 19 20 25 28 29 30 32 33 35 41

734 738 నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

(పాత నిబంధనలు)

పూర్తిపరీక్షలో కృతార్థులు : ఎవ్వరూ లేరు.

ఇంగ్లీషు—i లో కృతార్థులు : ఎవ్వరూ లేరు.

ఫిజిక్సులో కృతార్థులు : ఎవ్వరూ లేరు.

కెమిస్ట్రీలో కృతార్థులు : 742 43

బాటనీలో కృతార్థులు : 742 44

జాలజీలో కృతార్థులు : ఎవ్వరూ లేరు.

రెండవ సంవత్సరం

పూర్తిపరీక్షలో కృతార్థులు : 747 48 49 51 52 54 55 58 59 60 64 65 68 70

ఇంగ్లీషు—ii లో కృతార్థులు : 744 50 56 57 61 62 65 66 67 69

గణితంలో కృతార్థులు : 744 50 56 57 61 62 66 69

ఫిజిక్స్‌లో కృతార్థులు : 756 57 61 62 63 66 69

ఫిజియాలజీ మొదటిసారిలో కృతార్థులు : 744 50 67

745 46 53 71 నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

మూడవ సంవత్సరం

పూర్తిపరీక్షలో కృతార్థులు : 772 73 75 76 77 78 79 81 82 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 97 98 99 800

మైక్రోబయాలజీలో కృతార్థులు ఎవ్వరూ లేరు.

ఎకనామిక్స్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో కృతార్థులు : 780 96 801 02

774 నెంబరుగల అభ్యర్థి ఫలితం తరువాత ప్రకటిస్తారు.

ఎం. ఎ సి. డిగ్రీపరీక్ష

బ్రాంచి-5 జియోలజీ ప్రీవియస్

256 57 58 59 60 61

255—ఎ నెంబరుగల అభ్యర్థి ఫలితం తరువాత ప్రకటిస్తారు.

ఫైనల్

మొదటి తరగతి : 440 41

రెండవ తరగతి : 442 43

ఎం.ఎస్‌సి.(టెక్) డిగ్రీపరీక్ష

జియోఫిజిక్స్ పార్టు - II ఫైనల్

మొదటి తరగతి : 631 32 33 34 35 36 37 39 40 42 43 46 47

రెండవ తరగతి : 638 41 44 630 45 48 నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

ఎప్లైడ్ ఫిజిక్స్ పార్టు - I (పాతనిబంధనలు)

రెండవ సంవత్సరం

పూర్తిపరీక్షలో కృతార్థులు : 534 35 38 39 41 43 44 46 47 49 52

లిఖిత భాగంలో కృతార్థులు : 559 69 70 73

ప్రాక్టికల్ భాగంలో కృతార్థులు : 536 37 40 42 48 50 51 54 55 65 66 67 63

561 73 నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

పూర్తి పరీక్ష (i, ii పార్టులు)

డిస్టింక్షన్‌లో మొదటి తరగతి : ఎవ్వరూ లేరు.

మొదటి తరగతి : 559 70 75 78 79 81 83 85 86 87

రెండవ తరగతి : 580 82 84

పార్టు ii చివరి సంవత్సరం మాత్రమే

పూర్తిపరీక్షలో కృతార్థులు : 565 66 67 68 71 72 74 76 77

లిఖిత భాగంలో కృతార్థులు: ఎవ్వరూలేరు.

ప్రాక్టికల్ భాగంలో కృతార్థులు : ఎవ్వరూ లేరు.

561 73 నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.



భారత రాష్ట్రపతిగా ఎన్నికయినందుకు అనిల్ అభినందించడానికి వచ్చిన లక్షల ప్రజానీకానికి శ్రీ వి. వి. గిరి "ఎ" విజయ సంకేతాన్ని చూపించినప్పుడు తీసిన ఫోటో. శ్రీ గిరి పక్కన శ్రీమతి సరస్వతీబాయ్ గిరి వున్నారు.

వ్యవసాయోపయోగాలకు విద్యుత్ రేట్లు తగ్గింపు ప్రతిపాదన

లోక్‌సభలో మంత్రి డాక్టర్ రావు తిరస్కృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 25: వ్యవసాయోపయోగాలకు వినియోగించే విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గించాలన్న కోర్కెను కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తిరస్కరించారు.

శ్రీ సురాజభాన్ ప్రశ్నకు డాక్టర్ రావు సమాధానమిస్తూ, చాలా విద్యుచ్ఛక్తి బోర్డులు నష్టంలో నడుస్తున్నవని, ఆ నష్టం భర్తీ కావాలంటే విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గించడం సాధ్యం కాదని అన్నారు.

నాల్గవ ప్రణాళికలో 12 లక్షల పంపు సెట్లకు విద్యుచ్ఛక్తి సమకూర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

—:o:—

యు. పి. లో మంత్రివర్గం మార్పు

పదంతు ?

కాన్పూరు, ఆగస్టు 25: ఉత్తరప్రదేశ్‌లో శ్రీ చరణసింగ్ ముఖ్యమంత్రిగా, ఆయన నాయకత్వాన ఉన్న భారతీయ క్రాంతిదళ్‌లో రాజీ విషయమైన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వర్గంవారు తమలో పూట్లాడుతున్నారనే వార్తలను మాజీ మంత్రి, బి.కె.డి. నాయకుడు శ్రీ శ్యామలాల్‌యాదవ్ ఖండించారు.

బి.కె.డి. తన విభాగాలకు కట్టుబడి ఉందని, కాంగ్రెస్ మంత్రివర్గాన్ని పతనం చేయడం ద్వారానే దాని లక్ష్యాలు సాధించడం సుసాధ్యం కాగలదని అన్నారు.

మధ్యప్రదేశ్‌లో పరిస్థితి

భోపాల్, ఆగస్టు 25: మధ్యప్రదేశ్‌లో కనీసం 80 మంది కాంగ్రెసు శాసనసభ్యులు పార్టీ ఆదేశాన్ని ధిక్కరించి రాష్ట్రపతి ఎన్నికలో శ్రీ గిరికి వోటు చేశారని తెలుస్తున్నది.

వీరికరాలు నాయకుడు మాజీ—ముఖ్యమంత్రి శ్రీ డి.పి. మిశ్రా, ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ శుక్లాకు, రాష్ట్రంలో సమైక్యతతో ప్రధానమంత్రిని బలపరచవలసిన అవశ్యకతను నొక్కి వక్కాణించారని చెబుతున్నారు.

శ్రీ డి.పి. మిశ్రా నాయకత్వాన ఉన్న ప్రదేశ్ కాంగ్రెస్ పూర్తిగా ప్రధాని వెంట ఉండడం, ఎ.ఐ.సి.సి. ప్రత్యేక సమావేశంలో ప్రధాని నిర్ణయాన్ని బలపరచడం తథ్యమని అంటున్నారు.

పోతే పూర్తిలో సంయుక్త విధాయకుడర్ మంత్రివర్గం పతనమైనప్పుడు, కాంగ్రెసులో చేరిన మాజీ—ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్‌సింగ్, ఆయన అనుచరులైన 15 మంది సభ్యుల దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ విధానాలను సమర్థించగలరని చెబుతున్నారు.

"ఎడ్ సిండికేట్"

త్రివేంద్రం, ఆగస్టు 25 — కేరళలో యునైటెడ్ ఫ్రంట్ ప్రకటించిన విధానాలను వ్యతిరేకించే "సిండికేట్" ఒకటి మార్క్సిస్టుపార్టీలో ఉన్నదని కేరళ మంత్రివాద కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కుమారన్ చెప్పారు. ఈ సిండికేట్‌పు అదుపులో పెట్టి, ఫ్రంట్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తోడ్పడవలసిందిగా మార్క్సిస్టు పార్టీ హైకమాండ్‌ను అయన విజ్ఞప్తి చేశారు. రాజీకి రావడం కోసం ఫ్రంట్ రాష్ట్ర ప్రజలకు యిచ్చిన వాగ్దానాలకు రాయి రిలోడవాలిన్న దలచుకోలేదన్నారు. రాష్ట్రంలో విద్యుత్కరణ పరిపాలన ఏర్పాటు చేయగలమని ఫ్రంట్ హామీ ఇచ్చింది.

—:o:—

రాష్ట్రపతితో ప్రధాని సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 25: భారత రాష్ట్రపతిగా శ్రీ వి. వి. గిరి ప్రమాణాన్ని స్వీకరించిన వెంటనే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆయనను కలుసుకున్నారు.

ప్రభుత్వం తరపున కొత్త రాష్ట్రపతిని ప్రధాని కలుసుకునే ఆచారం ప్రకారం యిది జరిగింది. (యు. ఎస్. ఐ)

కాంగ్రెసు విచ్ఛిత్తి నివారణకు ముఖ్యమంత్రులతుదియత్నం

శ్రీమతి గాంధితో చవాన్ చర్చలు ఉభయ వర్గాలమధ్య రాజీకి ఆస్కారం లేని స్థితి

న్యూఢిల్లీ, ఆగస్టు 25: నేడు జరుగనున్న కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి హాజరయ్యేందుకు పలువురు ముఖ్యమంత్రులు కాంగ్రెసు పార్టీని విచ్ఛిన్నం కాకుండా రాజీచేయడానికి తుది ప్రయత్నాలు చేస్తున్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్‌జోషీయా ఇప్పుడు ఈ కోవలో చేరారు.

శ్రీ సుఖాడియా ఇప్పుడు పట్టిన వెంటనే శ్రీ వై.బి. చవాన్, శ్రీ సి.బి. గుప్తాలతో చర్చలు జరిపారు.

అయితే వారి కృషి ఫలించిన సూచనలు ఇంతవరకు కనిపించలేదు.

శ్రీమతి గాంధి ప్రత్యర్థులు క్రమశిక్షణ చర్య తీసుకోవాలన్న తమ వాదాన్ని పునరుద్ఘాటించారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిని "ఇక్కడొకందల్ల పిందినఫలితాలు" ఎంత కాలం అనుభవించనిస్తారో కార్యవర్గం నిర్ణయించాలని వారు అన్నారు.

ఇది ఇలా ఉండగా పార్టీ సిద్ధాంతాలను, కార్యక్రమాలను, విధానాలను త్రోసివుచ్చి, పనైక్యతకు లేదా రాజీకి తాము సంసిద్ధంగా లేమని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నిన్న రాత్రి ప్రకటన చేశారు.

ఉభయ వర్గాల మధ్య ప్రధానమైన అనుసంధాన కర్తగా కనిపిస్తున్న శ్రీ చవాన్ నిన్న రాత్రి శ్రీమతి గాంధిని కలుసుకున్నారు. అంతకుముందు ఆయన శ్రీ సుఖాడియా, శ్రీ హితేంద్రదేశాయ్‌లతో సమాలోచనలు జరిపారు.

సంతాయుషి తాకీదులు అందజేయబడిన ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులు శ్రీయుతులు కమలాపతిత్రిపాఠీ, ఎ.పి. శర్మ, బైల్‌సింగ్ తాము అనుసరించవలసిన వైఖరిని గూర్చి చర్చించారు.

అనంతరం శ్రీ త్రిపాఠీ శ్రీమతి గాంధితో సమాలోచనలు జరిపారు.

మరో 48 మంది పార్లమెంటు సభ్యులు శ్రీమతి గాంధి నాయకత్వం పట్ల సంపూర్ణమైన విశ్వాసం ప్రకటించారని శ్రీ ఎ.పి. శర్మ పత్రికా విలేకరులకు తెలిపారు. మొన్న 248 ఎం.పి. లు శ్రీమతి గాంధి పట్ల విశ్వాసం ప్రకటించినట్లు వార్తలు అందాయి.

శ్రీయుతులు ఫక్రుద్దీన్ ఆలీ, జి.ఎల్. నందా కూడా ప్రధానమంత్రిని కలుసుకున్నారు.

క్రమశిక్షణను అనులు జరపడం, పార్టీలో

లెవి నుంచి మిల్లుల మినహాయింపు

పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు ఉత్తర్వు

కీలూరు, ఆగస్టు 25: మిల్లర్ల దగ్గర వున్న సరుకు గడ్డు వెంట్లో స్థానిక వినియోగానికి వినియోగం చేయడానికి వీలుగా, మొదటి పంట నిల్వల విషయంలో జిల్లాలోని బియ్యం మిల్లులను (సహకార మిల్లులుసహా) 80 శాతం లెవీనుంచి మినహాయిస్తూ, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ ఉత్తర్వు జారీచేశారు. ఇది 19 వ తేదీనుంచి అమలులోకి వస్తుంది.

—:o:—

రుమేనియాతో సిరియా దౌత్య సంబంధాలు రద్దు

డెమాస్కస్, ఆగస్టు 25: సిరియా నేడు రుమేనియాతో దౌత్య సంబంధాలు తెంచుకున్నది.

ఇజ్రాయిల్‌తో రాయబార స్థాయిలో దౌత్య సంబంధాలు నెరపాలనాని రుమేనియా ప్రభుత్వం ఇటీవల నిర్ణయించుకున్నందుకు నిరసనగా సిరియా ప్రభుత్వం పై చర్య తీసుకున్నది.

ధర్నా చేసిన ఇద్దరు విద్యార్థులు అరెస్టు

అఖిలభారత కాంగ్రెసు సంఘ కార్యాలయం ఎదుట "ధర్నా" చేపడుతుండగా ఢిల్లీ విశ్వవిద్యాలయం వ్యవసాయశాస్త్ర శాఖకు చెందిన ఇద్దరు విద్యార్థులను పోలీసులు నేడు అరెస్టు చేశారు.

ప్రధానమంత్రి పైన, రాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా వోటింగ్ స్వేచ్ఛ కోరినవారిపైన ఎలాంటి చర్య తీసుకోరాదని ఆ విద్యార్థులు కోరారు.



పశ్చిమ బెంగాల్‌లో 50 వేల వాలెంటీర్లతో మార్క్సిస్టు దళం

రాష్ట్ర అతివాద కమ్యూనిస్టు పార్టి కార్యదర్శి ప్రమోద్ దాస్‌గుప్త ప్రకటన

కలకత్తా, ఆగస్టు 25: పశ్చిమ బెంగాల్‌లో 50 వేల స్వచ్ఛంద సేవా దళాన్ని ఏర్పాటు చేయాలని మార్క్సిస్టు పార్టీ నిర్ణయించినట్లు పశ్చిమ బెంగాల్ మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ప్రమోద్‌దాస్ గుప్తా నిన్న వెల్లడించారు.

ఇంతవరకు 22 వేల స్వచ్ఛంద సేవకులకు శిక్షణ ఇచ్చినట్లుకూడా ఆయన తెలిపారు.

పట్టణాలలోను పల్లెలలోను ప్రజాబల్యమూలను బలపరచి వాటితో సహకరించుటే ఈ దళం లక్ష్యం అనికూడా ఒక విలేకరుల గోష్ఠిలో ఆయన అన్నారు.

ఈ దళం రాష్ట్రంలో సోదరుల బలగానికి సతతా ఉంటుందన్న విదంగలను ఆయన ఖండించారు. (యు.ఎస్.ఐ.)

—:o:—

ఆంధ్రతో సహా ఆరు రాష్ట్రాల పటాలు

సమితి సహాయంతో త్వరలో కార్యక్రమం అమలు

హైదరాబాద్, ఆగస్టు 25 అభ్యర్థుల సమితి ప్రత్యేకనిధి సహాయంతో ఇక్కడ ఏర్పాటు చేస్తున్న "సర్వేయింగ్, మ్యాపింగ్ కేంద్రం"వారు అక్టోబర్ నుంచి ఆంధ్ర ప్రదేశ్, గోవా, రాజస్థాన్, మహారాష్ట్ర, బీహార్, మధ్యప్రదేశ్‌లలో సమాచారాలు భవనాల స్వరూపాన్ని గురించి పటాలు తయారుచేయడం ప్రారంభిస్తారు.

కేంద్రం మేనేజర్ శ్రీ ఎస్. ఇ. లాండ్‌లెస్ యు. ఎస్. ఐ. విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమ సంస్థ కేంద్రంలో 18 మాపాలు పని చాలా కర్రీగా వుంటుంది దన్నారు. భవనాలకు పటాలు తయారు చేయడంలోను, సర్వేచేయడంలోను, నివుణులయినవారు అనేకులు, టైటిల్, ఫిలిప్పీన్స్‌ల నుంచి ఇక్కడకు వచ్చారు. వారు త్వరలో సర్వేపనులకు పటాలు తయారీకి సంబంధించిన పథకాలను రూపొందిస్తారు.

సమాచారాన్ని ఫోటోలు తీయడంలో ప్రారంభమయ్యే సర్వేకార్యక్రమం యాంత్రిక భవనాలకు పటాలు తయారు చేయడంలో పూర్తి అవుతుంది. ఇందుకు ఏర్పడ్డ పని తుంది. వచ్చే ఏడాది ఆఖరుకు పటాలు సిద్ధమవుతాయి.

భారత సర్వేసంస్థ సమితి ప్రత్యేకనిధి వారికి మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ కార్యక్రమం అమలు జరుగుతోంది. యంత్రాలు, ఇతర సాధన సంపత్తి అంతా ఇక్కడకు చేరింది. దేశపటాలను చిత్రించే యంత్రాలు ఇక్కడే పని ప్రారంభిస్తుంది. ఈ పథకం సందర్భంగా సర్వేలు మరి, దేశపటాల రచనలోను ఒక శిక్షణకేంద్రాన్ని కూడా ఇక్కడ నడుపుతున్నారు.

కాలినడకన భారతయాత్ర

బెంగాలీ యువకుడు విశ్వనాథ్ సాహసం

విజయవాడ, ఆగస్టు 25: కలకత్తా పారిశ్రామిక సంస్థ ఒకదానిలో కార్మికునిగా పనిచేసే 23 సంవత్సరాల యువకుడు శ్రీ విశ్వనాథ్ ఉత్సాహంతో ఈ సువిశాల భారతదేశాన్ని కాలినడకన పోలు చూసి తిరిగి స్వగ్రామం చేరుకోవాలనుకున్నారు. ఏప్రిల్ 20వ తేదీన కలకత్తానుంచి బయలుదేరిన ఈ యువకుడు 3870 మైళ్ల దూరం నడచి విజయవాడ చేరుకున్నాడు. ఇంతవరకు బీహార్, యు.పి., హర్యానా, రాజస్థాన్, గుజరాత్, మైసూరు, మద్రాస్ రాష్ట్రాలు దాటి ఆంధ్ర ప్రదేశంలోని విశ్వనాథన్ రోజుకు 40 మైళ్ల దాకా నడువగలనని చెబుతున్నాడు.

పొట్టిగా దృఢంగా ఉన్న ఆయన బరువు 52 కిలోలు' అని, తన కూడా 10 కిలోల బరువైన సామగ్రి మాత్రం మోసుకు తిరుగుతున్నానని నవ్వుతూ అన్నారు. రత పాదయాత్రికుడు ఒకప్పుడు ఇలాగే తిరిగి కలకత్తా చేరుకుంటానని చెప్పారు.

—:o:—

సైనిక తపాలాఫీసులలో అమ్మకానికి వస్తువులు

రు. 500 వరకు పరిమితి పెంచాలని నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 25: సైనిక తపాలాఫీసులద్వారా విక్రయించే వస్తువుల విలువ గరిష్ఠ పరిమితి 250 నుంచి 500 రూపాయలకు అర్హులైన 1 నుంచి పెంచాలని తంతితపాలా శాఖ నిర్ణయించింది. (యు. ఎస్. ఐ)

—:o:—

విద్యార్థి నాయకుడు బి. పుల్లారెడ్డి అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 25: విద్యార్థి నాయకుడు బి. పుల్లారెడ్డిని గురువారి నాడు నిరోధక నిర్బంధచట్టంక్రింద అరెస్టుచేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపించారు.

విజయవాడలో ప్రసూతి కేంద్ర భవనం

రెడ్‌క్రాస్ ఆవరణలో సబ్‌కలెక్టర్ చే శంకుస్థాపన

విజయవాడ, ఆగస్టు 25: 50 వేల రూపాయల ఖర్చుతో నిర్మించబడే 10 పడకల ప్రసూతి కేంద్రానికి యీరోజు ఉదయం యిక్కడ 'రెడ్‌క్రాస్' ఆవరణలో సబ్‌కలెక్టరు శ్రీ టి. నాగభూషణం శంకుస్థాపన చేశారు. జిల్లాకలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి అధ్యక్షత వహించి ఇటువంటి కృషిని ప్రశంసించి సంఘ సభ్యులను అభినందించారు.

కార్యదర్శి శ్రీ కపిల చినవెంకటరావు రెడ్‌క్రాస్ చరిత్రను సమీక్షిస్తూ, 1939 లో మచిలీపట్టణం జిల్లాప్రాంతికి ఉపశాఖగా ప్రారంభమయిన విజయవాడ రెడ్‌క్రాస్ చరిత్ర ఒడుదుడుకులుగా వుండి, యిప్పుడు సుస్థిరంగా ఏర్పడిం దన్నారు.

1947 లో 15 సెంట్ల స్థలం యివ్వబడిందని, దానికి ప్రాకారం నిర్మింపబడిందని, కాని 1965 లో పరిశ్రమల శాఖకు బదిలీ చేసేట్టు ప్రతిపాదన చేయబడిందని విశదం చేశారు. అయితే అప్పటి సబ్‌కలెక్టరు శ్రీ కుప్పుస్వామి అప్పటి కలెక్టర్ జయకర్‌జాన్‌సన్ పూర్తి మద్దతుతో ఆ ప్రతిపాదనను ఎదుర్కొని స్థలాన్ని రెడ్‌క్రాస్‌సంస్థకే దక్కించారని వివరించారు.

గవర్నరు శ్రీవేది చేత 1956 లో శంకుస్థాపన చేయబడ్డ మాతాశిశు సంక్షేమభవనం 1958 లో అప్పటి గవర్నర్ సతీమణి శ్రీమతి లలితా సహాయ్ ప్రారంభోత్సవం చేశారన్నారు.

ఒక ప్రసూతి కేంద్ర భవనానికి 13 వేల రూపాయలు దాతలనుండి విరాళాలు వసూలు చేయబడ్డాయని 'గిల్డు ఆఫ్ సర్వీస్' వారు ప్రభుత్వానికి సమర్పించిన రు. 30,000 వివరకు రెడ్‌క్రాస్ సంస్థానికి చెక్కిందని విశదం చేశారు.

ఇప్పుడు యీ ప్రసూతి కేంద్రంలో అర్హతగల సిబ్బంది అవసరం అని, అందుకు యీ సంస్థ స్వయంపోషకంగా వుండటానికి యీ భవనానికి చుట్టూ వ్యాపారానికి వనికి వచ్చేట్టు గదులు కట్టించి అద్దెకివ్వాలని సంకల్పమని తెలియజేశారు.

అనుభవజ్ఞులైన శ్రీ ముక్కామల నాగభూషణం శ్రమదానంచేసి యీ భవనిర్మాణం చేస్తామని ముందుకు వచ్చినందుకు వారికి తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

రిజర్వు బ్యాంకులో వ్యవసాయ పరపతి బోర్డు

సమీక్ష సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 25: రిజర్వు బ్యాంకులో వ్యవసాయ పరపతి బోర్డును ఏర్పాటు చేయాలని అఖిలభారత గ్రామీణ పరపతి సమీక్షా సంఘం సిఫార్సు చేసింది.

రిజర్వు బ్యాంకు గవర్నర్ నిదుగుంచిన ఈ సంఘం గత నెలలో తన నివేదిక సమర్పించింది.

దేశంలో పెద్ద జిల్లాలను ఎన్నిక చేసి ప్రతి జిల్లాలోను ఒక చిన్న రైతుల అభివృద్ధి ఏజెన్సీని ఏర్పాటు చేయాలని, మౌలిక బడిన ప్రాంతాలను వ్యవసాయక శక్తి కలిగినవే గాక గ్రామీణ విద్యుద్దీకరణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంఘం సూచించింది.

చిన్న రైతుల అభివృద్ధి సంస్థ, గ్రామీణ విద్యుద్దీకరణ కార్పొరేషన్, వ్యవసాయక రీఫైనాన్స్ కార్పొరేషన్‌లను గురించి సిఫార్సుల అమలు జరుగుతున్నదని అధికార వర్గాలు తెలుపుతున్నవి. (యు.ఎస్.ఐ.)

టెక్స్‌మో

చెలుకుగడ యంత్రము



టెక్స్‌మో ఇండస్ట్రీస్

మేట్టుపాళయం రోడ్డు, కోయంబత్తూరు-2

శాఖ:

మద్రాసు, మదురై, సేలం, సికంద్రబాద్, తిరుచ్చి, విజయవాడ

Printed and Published for Nageswara Rao Estates Privat Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 6667, 6226.